చంద్రబాబు పిటిషన్‌పై తీర్పు వాయిదా

- ఈలోగా కఠిన చర్యలొద్దు : హైకోర్టు

• లోపలి పేజీలో.. •

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 117 | విజయవాడ, మంగళవారం 28 నవంబర్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 28 November 2023 | Rs

డి ఫార్మసీ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలిటెక్నిక్ కళాశాలల్లో డి ఫార్మసీ కోర్సులకు సంబంధించిన ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సిహెచ్ నాగరాణి సోమవారం విడుదల చేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. 30 నుంచి డిసెంబర్ 2 వరకు విద్యార్థులు ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. డిసెంబర్ 4న సీట్ల కేటాయింపు చేస్తామని తెలిపారు. 5వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు 7వ తేదీలోపు ఆయా కళాశాలల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఫార్మసీ కోర్సుల అడ్మిషన్ల కౌన్సెలింగ్ రెండో దశ సోమవారం పూర్తయినట్లు నాగరాణి తెలిపారు. డి-ఫార్మా, ఫార్మస్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సులకు 9,951 మంది ఆప్షన్లు ఎంపిక చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో 3,345 మంది నూతనంగా సీట్లు పొందారని వివరించారు. విద్యార్థులు వెంటనే కళాశాలల్లో రిపోర్టు చేయాలని సూచించారు.

మోడీ ఓటమికి కౌంట్‌డౌన్

కార్మిక, కర్షక మహాధర్నాలో వక్తల పిలుపు

- వంతపాడుతున్న పార్టీలు ఆలోచించుకోవాలి
- ఉత్సాహంగా పాల్గొన్న కార్మికులు, రైతులు

రైతుల, కార్మికుల, వ్యవసాయ కార్మికుల బతుకులపై ముప్పేటా దాడి చేస్తున్న కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని ఎపి కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి సోమవారం విజయవాడలో నిర్వహించిన సంయుక్త మహా ధర్నా పిలుపునిచ్చింది. రాజ్యాంగాన్ని, లౌకిక, ప్రజాస్వామ్యాన్ని, పౌరుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ఓటమి లక్ష్య సాధనలో తొలిమెట్టు ఈ మహాధర్నా అని పేర్కొంది. మోడీ వినాశకర విధానాలతో దేశం ప్రమాదంలో పడిందని, బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మిక, కర్షకులపై ఉందని ధర్నాలో ప్రసంగించిన కార్మిక, కర్షక నేతలు నొక్కి చెప్పారు. మోడీ విధానాలను చంకనేసుకొని మోస్తున్న ఈ రాష్ట్రంలోని పార్టీలు వాస్తవాలు తెలుసుకొని ప్రజలతో కలిసి రావాలని, లేకపోతే ఆయా పార్టీలకు సైతం బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ సరిహద్దులో రైతులు సంవత్సరంపాటు వీరోచితంగా ఉద్యమించి వెనక్కికొట్టారు. చట్టాల రద్దు సందర్భంలో కేంద్ర సర్కారు రైతులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు. దాంతో నాడు రైతు పోరాటం ప్రారంభించిన నవంబర్ 26 స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా ఆందోళనలకు ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. అందులో భాగంగా విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో 27,28 తేదీలలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి మహాధర్నా చేపట్టారు. ధర్నాకు రైతు సంఘాల కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, కార్మిక సంఘాల నేతలు జి. ఓబులేషు, సిహెచ్ నర్సింగరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

2

విజయవాడలో నిర్వహించిన కార్మిక, కర్షక మహాధర్నాలో పెద్దసంఖ్యలో పాల్గొన్న శ్రమజీవులు (ఇన్‌సెట్) ప్రసంగిస్తున్న రైతు సంఘాల కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

రిపబ్లిక్ డే నాటికి అంబేద్కర్ విగ్రహం సిద్ధం

- సమీక్షలో ముఖ్యమంత్రికి అధికారుల నివేదన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలోని స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాబోయే రిపబ్లిక్ డే నాటికి సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం నిర్వహించిన సమీక్షలో అధికారులు నివేదించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడమని, ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నిర్దేశించుకున్న గడువులోగా పనులను పూర్తి చేయాలని, విగ్రహం ప్రారంభించే నాటికి ఒక్కపని కూడా పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు. కన్వెన్షన్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలను పక్కాగా కల్పించాలని, నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ కాన్సెప్ట్‌గా అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటవుతోందని, అంబేద్కర్ విగ్రహ పీఠం ఎత్తు 81 అడుగులు, విగ్రహం ఎత్తు 125 అడుగులు అని సిఎంకు అధికారులు తెలిపారు. అలాగే కృష్ణలంక ప్రాంతంలో రక్షణ గోడ పొడవునా 1.2 కిలోమీటర్లు సుందరీకరణ పనులపై పలు ప్రతిపాదనలను సిఎంకు అధికారులు వివరించారు. పార్కు, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి, ఎపిఐఐసి ఎమ్‌డి ప్రవీణ్‌కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు ఎస్ ఢిల్లీరావు, విజయవాడ మున్సిపల్ కమిషనరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు.

యూనిట్ రూ.7.75కు కొనుగోలు

- స్వల్పకాలికం పేరుతో డిస్కాంలు ఒప్పందం
- సెంబ్‌కార్ప్ నుంచి మరో 625 మెగావాట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే విధంగా డిస్కంలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. స్వల్పకాలికం ఒప్పందాల కింద అధిక ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. వేసవి పేరుతో కొనుగోలు చేస్తున్నామని చెబుతూ మార్చి వరకే ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. అక్టోబర్ నుంచి మార్చి వరకు 3,830 మిలియన్ యూనిట్ల(ఎంయు)ను రూ.7.75ల చొప్పున డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయి. తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌లోని 8 విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో డిస్కంలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రతినెలా 100 మెగావాట్లు చొప్పున వీటి నుంచి తీసుకోనున్నాయి. ఇది కాకుండా నెల్లూరు జిల్లాలో ఉన్న సెంబ్‌కార్ప్ ప్రైవేట్ థర్మల్ ఉత్పత్తి కేంద్రం నుంచి మరో 625 మెగావాట్ల(మెవా)ను డిస్కంలు యూనిట్‌కు రూ.3.84లు చొప్పున కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నాయి.

వేసవి పేరు చెబుతూ మార్చి వరకే ఒప్పందం

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు చేస్తున్నామని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే అక్టోబర్ నుంచే రూ.7.75 చెల్లించాల్సిన అవసరం ఏమిటో అర్థం కావడం లేదు. 2023-24 టారీఫ్ ఆర్డర్‌లో యూనిట్ ధర రూ.4.80 చొప్పున కొనుగోలు చేసేందుకు ఎపిఇఆర్‌సి డిస్కంలకు అనుమతి ఇచ్చింది. అనుమతినిచ్చిన ధరకంటే అదనంగా రూ.2.95లకు ఒప్పందం కుదుర్చుకున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ ఏడాది అక్టోబర్‌లో రోజువారీ డిమాండ్ 230 వరకు చేరుకుంది. ప్రస్తుతం వాతవరణం చల్లగా ఉండటంతో ఈ డిమాండ్ 195 ఎంయుల వరకే ఉంది. బొగ్గు ప్లాంట్ల నుంచి 100 ఎంయులు, సోలార్, విండ్ కలిపి 30 ఎంయు, కేంద్ర ఉత్పత్తి సంస్థల నుంచి 55 ఎంయుల వరకు డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ అందుతోంది. డిసెంబర్, జనవరిలో డిమాండ్ ఇంకా తగ్గే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు వేసవి కాలం పీక్ డిమాండ్ కూడా ఏప్రిల్, మే నెలల్లో అధికంగా ఉంటుంది. ఒప్పందం మాత్రం మార్చి వరకే డిస్కంలు చేసుకున్నాయి. ఏప్రిల్, మే నెలల కోసం ఎలాంటి కొత్త ఒప్పందాలు చేసుకోలేదు.

రేపు ఎపిఇఆర్‌సికి ఎఆర్ఆర్ ప్రతిపాదనలు

ఎపిఇఆర్‌సికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వార్షిక నివేదిక(ఎఆర్ఆర్)ను మూడు డిస్కంలు సమర్పించనున్నాయి. హైదరాబాద్‌లోని ఇఆర్‌సి కార్యాలయంలో బుధవారం వీటిని కమిషన్‌కు అందించనున్నాయి.

తిరుమల మాడవీధులలో ప్రధాని మోడీ

'శ్రీవారి' సేవలో మోడీ

• లోపలి పేజీలో.. •

తెలంగాణలో 'రైతుబంధు'కు బ్రేక్

- కోడ్ ముగిసేవరకు నిధులు విడుదల చేయవద్దని ఇసి ఆదేశం

కేసులకు భయపడేది లేదు

- పొదలాడ 'యువగళం'లో లోకేష్

ప్రజాశక్తి- అమలాపురం, రాజోలు

తనపై ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రంలోని మంత్రులకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, మరో మూడు నెలల్లో అరాచక పాలనకు ఫుల్‌స్టాప్ పడనుందని ఆయన పేర్కొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్‌తో తాత్కాలికంగా నిలిచిన యువగళం పాదయాత్ర 79 రోజుల విరామం అనంతరం తిరిగి సోమవారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడ నుంచి ప్రారంభమైంది. పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, ముఖ్యనేతలు పొదలాడ చేరుకున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా తాటిపాక సెంటర్‌లో నిర్వహించిన సభలో లోకేష్ మాట్లాడారు. వ్యవస్థలను మేనేజ్ చేసి టిడిపి అధినేత చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారన్నారు. తనపైనా సిఐడి అధికారులతో కేసులు పెట్టించారని వివరించారు. కానీ, ఒక్క ఆధారమూ చూపలేకపోయారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని పునరుద్ఘాటించారు. జగన్ పాలనలో సామాజిక అన్యాయం జరిగిందని విమర్శించారు.

దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల వారినీ కలిసి వారి సమస్యలు తెలుసుకుంటున్నానని తెలిపారు. టిడిపి-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి కష్టాలు తీరుతాయన్నారు. పాదయాత్రను మొదటి రోజు నుంచే అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేసిందని విమర్శించారు. అనంతరం యాత్ర నగరం మీదుగా మామిడికుదురు, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో సాగింది. అమలాపురంలోని పేరూరులో లోకేష్ రాత్రి బసచేశారు.

మారిన రూటు

లోకేష్ యువగళం యాత్ర గతంలో నిర్దేశించిన మార్గంలో కాకుండా ఈసారి రూట్ మారింది. కొత్త షెడ్యూల్ ప్రకారం పొదలాడ నుంచి నేరుగా కాకినాడ జిల్లాలోకి ప్రవేశించనుంది.

నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తున్న లోకేష్

గుజరాత్‌లో పిడుగులు పడి 27 మంది మృతి

అహ్మదాబాద్ : గుజరాత్‌లో పిడుగులు, అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. గడిచిన 24 గంటల్లో పిడుగుపాటుకు గురై 27 మంది చనిపోయారు. మరో 25 మంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో దాహోద్ జిల్లాలో నలుగురు, బరూచ్‌లో ముగ్గురు, తాపీలో ఇద్దరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాలతో దక్షిణ గుజరాత్ ప్రాంతంలోని పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. గుజరాత్‌లోని 251 తాలూకాలకు గాను 230 తాలూకాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. రాష్ట్ర అత్యయిక పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం పిడుగుపాటుకు 70కి పైగా మూగజీవాలు చనిపోయాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలోనూ పిడుగులు పడి అయిదుగురు చనిపోయారు.

అండమాన్ సమీపంలో అల్పపీడనం

అండమాన్ నికోబార్ దీవుల సమీపంలో అల్పపీడనం ఏర్పడిందని, ఇది క్రమేపీ బలపడి తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) తెలిపింది. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదిలి బుధవారం నాటికి బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

స్కాటిష్ పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యాన శనివారం గ్లాస్గోలో జరిగిన భారీ ర్యాలీ

పాలస్తీనాకు బ్రిటన్‌లో సంఘీభావ వెల్లువ

లండన్: గాజాలో శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలంటూ బ్రిటన్ అంతటా వేలాది మంది వీధుల్లోకి వచ్చి నినదించారు. గత ఏడు వారాలుగా క్రమం తప్పకుండా వారాంతంలో రెండు రోజుల పాటు పాలస్తీనా సంఘీభావ ర్యాలీలతో బ్రిటన్ హోరెత్తుతోంది. శని, ఆదివారాల్లో లండన్, గ్లాస్గో, మాంచెస్టర్, లీడ్స్ ఎడిన్‌బర్గ్, ఇతర ముఖ్య పట్టణాల్లో వేలాది మందితో ర్యాలీలు జరిగాయి. అమెరికా, బ్రిటన్, ఇతర సామ్రాజ్యవాదుల పూర్తి మద్దతుతో నెతన్యాహు ప్రభుత్వం సాగిస్తున్న యుద్ధ నేరాలను ఖండిస్తూ ప్లకార్డులు, పోస్టర్లు ప్రదర్శించారు. గాజాలో ఇజ్రాయిల్ నరమేధంపై ప్రజల్లో నెలకొన్న ఆగ్రహం ఈ ర్యాలీల్లో ప్రతిబింబించింది. బ్యాంకులన్నీ మూతపడ్డాయి.

పాలస్తీనాకు సంఘీభావంగా యూనివర్సిటీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు వచ్చి ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఇందుకు అభినందించాల్సింది పోయి, యూనివర్సిటీల పాలకవర్గాలు అణచివేత చర్యలకు పాల్పడ్డాయి. సంఘీభావ ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థి గ్రూపులను సస్పెండ్ చేశాయి. పాలకవర్గాల చర్యను నిరసిస్తూ అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు క్యాంపస్‌లలో ఆందోళనకు దిగారు. వారు ఏం చేశారన్నదాంతో నిమిత్తం లేకుండా ఎవరినైనా అరెస్టు చేసే నిరంకుశ అధికారాన్ని ప్రభుత్వం పోలీసులకు ఇచ్చింది. దీంతో సెక్షన్12 కింద లండన్‌లో 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం, ఇజ్రాయిల్ అనుకూలవాదులు నిరసనకారులపై జాతి విద్వేషకులన్న ముద్ర వేస్తున్నాయి.

సిరియాలోని డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇజ్రాయిల్ దాడిని రష్యా ఖండించింది. ఇది రెచ్చగొట్టే చర్య అని రష్యన్ విదేశాంగ మంత్రి మేరియా జఖరోవ్ పేర్కొన్నారు.

ఎలుగుబంటి దాడిలో సంరక్షకుడు మృతి

- విశాఖ ఇందిరా జూ పార్కులో విషాదం

ప్రజాశక్తి- ఆరిలోవ (విశాఖపట్నం)

విశాఖలోని ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో సోమవారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. హిమాలయన్ ఎలుగుబంటి దాడి చేయడంతో యానిమల్ కీపర్ (సంరక్షకుడు) మృతి చెందారు. ఇక్కడి జంతు ప్రదర్శనశాలలో ఇటువంటి ఘటన జరగడం ఇదే మొదటిసారి. జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా కథనం ప్రకారం... విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం తిమిటేరు బూర్జవలస గ్రామానికి చెందిన బనవారపు నగేష్ (23) ఏడాదిన్నర క్రితం విశాఖ జూ పార్కులో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో యానిమల్ కీపర్‌గా చేరారు. సోమవారం ఉదయం రిజ్వాన్ అనే పేరుగల హిమాలయన్ ఎలుగుబంటి ఉండే నైట్ క్రాల్‌ను శుభ్రం చేసేందుకు ఎప్పటిలాగే వెళ్లారు. సాధారణంగా ఎలుగుబంటి ఉన్న నైట్ క్రాల్‌కు నాలుగు గేట్లు ఉంటాయి. మొదట ప్రధాన గేట్‌ను తెరిచి వేరే గదిలో ఉన్న ఎలుగుబంటికి ఆహారం అందిస్తారు. ఆ తరువాత దాన్ని సందర్శకుల కోసం వేరే గేట్ ద్వారా డే క్రాల్‌లోకి వదులుతారు. ఇలా వదిలిన వెంటనే ఆ ద్వారాన్ని మూసివేసి ఎలుగుబంటి ఉండే గదిని శుభ్రం చేస్తారు. అయితే, గేటును మూయకుండా గదిని శుభ్రం చేసే క్రమంలో బయటకు వెళ్లిన ఎలుగుబంటి తిరిగి వచ్చి గదిని శుభ్రం చేస్తున్న నగేష్‌పై దాడి చేసింది. తీవ్రగాయాలతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కుటుంబానికి అటవీ శాఖ నుంచి రూ.10 లక్షలు అందివ్వనున్నట్లు క్యూరేటర్ తెలిపారు. నగేష్‌పై దాడి చేసిన హిమాలయన్ ఎలుగుబంటిని ఏడాదిన్నర క్రితం మిజోరాంలోని ఐజ్వాల్ జూ పార్కు నుంచి ఇక్కడకు తీసుకువచ్చామన్నారు. ఆరిలోవ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. సిఐ సోమశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



దాడి చేసిన ఎలుగుబంటి

నగేష్

రహస్యంగా ఉంచేందుకు ప్రయత్నం!

నగేష్ ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో ఎలుగుబంటి ఉండే నైట్ క్రాల్‌ను శుభ్రం చేసేందుకు వెళ్లారు. 10.30 గంటలకు జూనియర్ వైద్యుడు ఎలుగుబంటి ఉండే నైట్ క్రాల్‌కు వెళ్లారు. ఎలుగుబంటి స్థితిగతులను తెలియజెప్పాల్సిన నగేష్ ఆయనకు

మిగతా 2లో

మంత్రి చెల్లుబోయినకు స్వల్ప అస్వస్థత

- మణిపాల్‌కు తరలింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సోమవారం సాయంత్రం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయన్ను కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు గ్యాస్ట్రిక్ సమస్య లేక గుండెకు సంబంధించిన సమస్య అనేది పరీక్షించాల్సి ఉందని, ప్రస్తుతం ఆయనకు ఎటువంటి ఇబ్బంది లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. మంగళవారం ఉదయం మరోసారి పరీక్షలు నిర్వహించాల్సి ఉందని తెలిపినట్లు సమాచారం. మంత్రి ఆరోగ్య పరిస్థితిపై సిఎం ఆరా తీసినట్లు తెలిసింది.

ఢిల్లీలో ఎందుకు దాక్కున్నావ్ లోకేష్

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భయాన్ని పరిచయం చేసేవాడివే అయితే ఢిల్లీలో ఎందుకు దాక్కున్నావ్ లోకేష్ అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లోకేష్‌కు బూతులు మాట్లాడటం, పూనకం వచ్చినట్లు ఊగిపోవడం వచ్చన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌ను ప్రలోభపెట్టి ఆయన వెంట పడుతున్నారని, అసలు టిడిపి తరపున పోటీ చేయడానికి చంద్రబాబుకు 175 నియోజకవర్గాలకు అభ్యరులున్నారా? అని ప్రశ్నించారు. ప్రజల బాగోగులు చూస్తూ, వారికి సంక్షేమం అందించిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

డిసెంబర్‌లో భీమవరానికి సిఎం

- విద్యాదీవెన నిధులు విడుదల

ప్రజాశక్తి - భీమవరం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డిసెంబర్ మొదటి వారంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం రానున్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు సంబంధించిన విద్యాదీవెన పథకం సొమ్మును భీమవరంలో బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఖరారు కావడంతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి యు.రవిప్రకాష్, విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్ కోసం పట్టణ శివార్లలోని బివి.రాజు కళాశాలలోని గ్రౌండ్‌ను, అదే రోడ్డులో ఉన్న ఆంజనేయస్వామి గుడి వెనుక మరో స్థలాన్ని పరిశీలించారు. బహిరంగ సభకు బైపాస్ రోడ్డులోని ఒక స్థలాన్ని వారు పరిశీలించారు. రూట్‌మ్యాప్‌కు సంబంధించిన వివరాలను సిఎంఒకు పంపారు. అయితే తొలుత డిసెంబర్ ఎనిమిదిన సిఎం భీమవరం రానున్నారని ప్రచారం సాగింది. అయితే తేదీ ఖరారు కాలేదని, మొదటి వారంలో వస్తారని, తేదీ త్వరలోనే ఖరారవుతుందని అధికారులు తెలిపారు.

సిఎం హామీల సత్వర అమలుకు చర్యలు

- సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీల సత్వర అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సిఎం హామీల అమలుపై సోమవారం సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. సిఎం జిల్లాల పర్యటన సందర్భంగానూ, వివిధ బహిరంగ సభల్లోనూ ప్రజలకు ఇచ్చిన హామీలు, వివిధ ప్రజా ప్రతినిధుల లేఖలకు స్పందించి ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సమీక్షించారు.

మొత్తం 443 సిఎం హామీలకు గానూ, ఇప్పటికి 123 హామీలకుపైగా పరిష్కరించగా, ఇంకా 224 హామీలకు సంబంధించిన ఫైళ్లు వివిధ శాఖాధిపతుల స్థాయిలో ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. మరో 24 అంశాలకు సంబంధించి స్టేటస్ అప్‌డేట్ చేయాల్సి ఉండగా, ఆర్థిక అంశాలకు సంబంధించి 72 హామీలు ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, టిఆర్అండ్‌బి కార్యదర్శి ప్రద్యుమ్న, సిఎంఒ కార్యదర్శి ఆర్ ముత్యాలరాజు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహాధర్నాలో అభివాదం చేస్తున్న నేతలు

మోడీ ప్రభుత్వ వినాశకర విధానాలపై

పిడికిలెత్తిన కార్మిక, కర్షక లోకం

రెండు రోజుల్లో 29 అంశాలపై చర్చలు, తీర్మానాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులు, కార్మికులకు తీరని ద్రోహం చేస్తూ అన్యాయమైన విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు సమర శంఖారావం పూరించారు.

అటవీ హక్కులు కాలరాయడం సరికాదు

- **రైతు సంఘాల నాయకులు సింహాద్రి ఝాన్సీ, ఐఎఫ్‌టియు నాయకులు పి ప్రసాదు**

ఖనిజాల దోపిడీ కోసం అటవీ ప్రాంతాల నుండి ఆదివాసీలను తరిమేయడం, తెగల మధ్య తగువులు పెట్టి హింసను ప్రేరేపించడం వంటి చర్యలకు దిగుతున్న మోడీని అధికారంలో నుండి సాగనంపాల్సిందే. మణిపూర్ ఘర్షణల వెనుక భూకబ్జా ప్రణాళిక ఉంది. స్త్రీలపై అనాగరిక దాడి వెనుక కార్పొరేట్ శక్తులు ఉన్నాయి.

విద్యావిధానం సరికాదు : ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం సరికాదు. దీనిలో కేంద్రీకృతం, మతతత్వం, కాషాయీకరణ ప్రధానంగా ఉన్నాయి. వాటిని అంగీకరించడానికి వీల్లేదు. రాష్ట్రాల చేతుల్లో ఉన్న హక్కులనూ కాలరాస్తున్నారు.

ఉపాధి హామీని దెబ్బతీస్తున్నారు

- **వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దడాల సుబ్బారావు, ఆవుల శేఖర్**

ఉపాధి హామీ పనులకు రోజుకు రూ.600 వేతనం, 200 రోజులకు పెంచాలని ఉన్నా కేంద్రం ఎత్తేయాలని చూస్తోంది. దేశంలో 15 కోట్ల మంది ఈ పథకం కింద రిజిస్టరయ్యారు. వారందరికీ అన్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అసలు దీన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు.

కూలీల డబ్బు వాడుకున్న ప్రభుత్వం

- **అసంఘటిత రంగ నాయకులు ఆర్.వి.నరసింహారావు, వెంకటసుబ్బయ్య**

దేశంలో 43.99 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. అందులో నిర్మాణరంగం కీలకమైంది. వీరి కోసం 1996లో తీసుకొచ్చిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగార్చాయి. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో సంక్షేమ బోర్డులో ఉన్న కార్మికుల డబ్బులు 1,800 కోట్లు వాడేసుకుంది. లైసెన్సు ఉన్న ఆటో డ్రైవర్లందరికీ వాహనమిత్ర అమలు చేయాలి.

పట్టణాలు, గ్రామాల్లోనూ పన్నుల దోపిడీ

- **పౌర సంక్షేమ సంఘాల కన్వీనర్ సిహెచ్.బాబూరావు**

పనులు చేయకపోయినా వేర్వేరు పేర్లతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా దోచుకుంటున్నాయి. సంస్కరణలని పేరుపెట్టి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాయి. అన్ని వ్యవస్థలనూ, రంగాలనూ కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర షరతులకు తలొగ్గి రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టారీతిన పన్నులు వసూలు చేస్తున్నారు.

స్టీలు ప్లాంటు ప్రజల సొమ్ము

- **స్టీలు ప్లాంటు యూనియన్ నాయకులు ఆదినారాయణ**

విశాఖ స్టీలు ప్లాంటు ప్రజల సొమ్ము. కార్మికుల కష్టార్జితంతో నిర్మించింది. దేశానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నా ఇప్పుడు దాన్ని అమ్మాలనుకుంటున్నారు.

మహిళల శ్రమ దోపిడీ

- **స్కీమ్‌వర్కర్స్ నాయకులు బేబీరాణి, దయామణి**

రాష్ట్రంలో జీతాలు పెంచకుండా జగన్ ప్రభుత్వం స్కీము వర్కర్ల శ్రమను దోపిడీ చేస్తోంది. ఇసుకను నిలిపేసి అసంఘటితరంగ కార్మికుల పొట్ట కొడుతున్నారు. పెద్దయెత్తున అవినీతి జరుగుతోంది. మద్యంలో రూ.24 వేలకోట్ల లాభం వస్తే ఎక్కడికి పోయిందో తెలియదు.

మోడీ పాలనలో తీవ్ర అవినీతి, అక్రమాలు

- **కార్మిక నాయకులు మోహన్, సుధీర్, రాజు**

మోడీ పాలనలో అవినీతి, అక్రమాలు విపరీతంగా పెరిగాయి. అదానీ కుమారుని ఆదాయం విపరీతంగా పెరిగింది. మోడీ ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను ఆధారంగా చేసుకుని దోచుకుంటున్నారు. వలస కార్మికులపై వార్తలు రాసిన మీడియా సంస్థలపై దాడులు చేస్తున్నారు.

ప్రాజెక్టుల ఊసేలేదు :

- **రైతు నాయకులు గాలి చంద్ర, పువ్వాడ సుధాకర్**

రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, ఉపాధి కల్పనకు తోడ్పడే ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దృష్టి లేదు. ఎన్నికల అవసరంగా వాటిని వాడుకుంటున్నారు. రాజధానిని కావాలని ఇబ్బంది పెడుతున్నారు.

కిక్కిరిసిన జింఖానా గ్రౌండ్

దేశ వ్యాప్త పిలుపులో భాగంగా విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో రెండురోజులపాటు నిర్వహించనున్న మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుండి రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, సంఘాల నాయకులు, పెద్దయెత్తున తరలివచ్చారు. జింఖానా గ్రౌండ్ కిక్కిరిసింది. నిర్వాహకులు అప్పటికప్పుడు అదనంగా టెంట్లు తెప్పించి వేయాల్సి వచ్చింది. ఉదయం పదిగంటల నుండి 12 గంటల వరకూ ఒక సెషన్, మధ్యాహ్నం మూడుగంటల నుండి నాలుగున్నర వరకూ, ఐదుగంటల నుండి ఏడుగంటల వరకూ మరోసెషన్ నిర్వహించారు. రెండురోజులపాటు రైతులు, కార్మికులు అక్కడే ఉండనున్నారు. 29 తీర్మానాలను వేర్వేరు రంగాల నాయకులు ప్రవేశపెట్టనున్నారు. రాత్రి 8:30 వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విశాఖ స్టీలు ప్లాంటు, ఢిల్లీలో రైతులు నిర్వహించిన ఆందోళనలపై చిత్రీకరించిన రెండు షార్ట్ ఫిల్మ్‌లను ప్రదర్శించారు.

మోడీ ఓటమికి కౌంట్‌డౌన్

ఎవడబ్బ సొమ్మని కార్పొరేట్లకు రుణ మాఫీ: వడ్డే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతుల రుణాలు మాఫీ చేయమంటే నిరాకరించిన మోడీ ప్రభుత్వం, ఎవడబ్బసొమ్మని బ్యాంకుల్లో కార్పొరేట్లు తీసుకున్న రూ.14.50 లక్షల కోట్లు మాఫీ చేసిందని ప్రశ్నించారు. 'చిన్న రాష్ట్రమైనా కేరళ రుణ విమోచన చట్టం తెచ్చి రైతుల ఆత్మహత్యలను నివారించింది. అటువంటి చట్టం కేంద్రం ఎందుకు తీసుకురాదు? దశాబ్దాలుగా కార్మికులు సాధించుకున్న చట్టాలను తీసేసి కోడ్లు తెచ్చి వారికి ఉన్న కనీస హక్కులు కాలరాసింది' అని అన్నారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని, వాటికి భయపడకుండా కార్మిక, కర్షక ఉద్యమాలకు ప్రచారం కల్పించాలని కోరారు. అధిక సంఖ్యలో వచ్చిన మహిళల ఉత్సాహాన్ని చూస్తుంటే మోడీని గద్దె దించగలమన్న విశ్వాసం పెరిగిందన్నారు.

సమరశంఖం

సిఐటియు నాయకులు వి ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ సంఘీభావ దశ నుంచి కార్మిక, కర్షక ఐక్య సమరశంఖం పూరించే స్థాయికి ధర్నా విస్తృతం చెందింది. అందుకే ఈ రోజు ప్రజా ఉద్యమాలకు చారిత్రక దినమని చెప్పారు. 'ప్రజలకిచ్చిన హామీల అమలుపై ఆ ఒక్కటి అడగకు అంటున్న మోడీ, కార్పొరేట్ల పెరుగుదల తన వల్లనే జరిగిందంటున్నారు. ఆయన ఎవరి కోసం పని చేస్తున్నారో ఈ ఉదంతంతో అర్థమవుతుంది' అని అన్నారు. అన్ని విధాలా అన్యాయం చేస్తున్న మోడీని ఇంటికి పొమ్మనే హక్కు కార్మిక, కర్షకులకే ఉందన్నారు. ఈ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు మోడీని బలపర్చడానికి ఆతృత పడటం మానేసి ప్రజలపక్షం వహించాలన్నారు. ఎఐకెఎస్ జాతీయ నాయకులు రావుల వెంకయ్య మాట్లాడుతూ అజాత శత్రువు అలిగిన నాడు సాగరములన్నీ ఏకమవుతాయన్నట్లు రైతులు ఆగ్రహిస్తే మోడీ సర్కారు దిగిపోవడం ఖాయమన్నారు. స్వామినాథన్ సిఫారసు మేరకు రైతులకు సి2+50 శాతం ఎంఎస్‌పిని గ్యారంటీ చేస్తూ చట్టం చేయాలని చుండూరు రంగారావు తీర్మానం ప్రవేశపెట్టారు.

వైజాగ్ స్టీల్ అమ్మకాన్ని ఎదిరించాలి

కొన్ని దశాబ్దాల్లో కార్మికుల, ఉద్యోగుల సమిష్టి శ్రమ వలన వైజాగ్ స్టీల్ ఆస్తుల విలువ రూ.3 లక్షల కోట్లకు చేరిందని, అటువంటి సంస్థను కేంద్రం కారుచవకగా అమ్మాలని చూస్తోందని, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను ఏకతాటికొచ్చి అడ్డుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం పగటి వేషగాడి అవతారం ఎత్తడం మోడీకి అలవాటని, ఆయన్ని, ఆయనకు మద్దతిచ్చే ఈ రాష్ట్రంలోని పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఎఐటియుసి నేత జి ఓబులేషు అన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల కోసం బిజెపి తెచ్చిన విద్యుత్ సంస్కరణల బిల్లును కేంద్రం ఉపసంహరించాలని ఇఫ్టూ నాయకులు జాస్తి కిషోర్ కోరారు. అనంతపురం జిల్లాలో వ్యవసాయ పంపుసెట్లకు జగన్ ప్రభుత్వం మీటర్లు అమర్చదలిస్తే రైతులు తీవ్రంగా ప్రతిఘటించారని, ఆ స్ఫూర్తిని రాష్ట్రమంతా కనబర్చాలని ఎం గిరీష్ చెప్పారు.

అరకొర జీతాలే దేశభక్తా?

ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేస్తున్న స్కీం వర్కర్లకు అరకొర జీతాలివ్వడమేనా మోడీ దేశభక్తి అని ఎపి అంగన్‌వాడీ సంఘ రాష్ట్ర నేత కె సుబ్బరావమ్మ ప్రశ్నించారు. విసిగివేసారిన అనంతరం ఈ నెల 8 నుంచి అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మద్దతివ్వాలని లలితమ్మ కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు నేత కె ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల స్థితిగతులపై అధ్యయనానికి వేసిన కమిషన్లు ఆత్మహత్యలను ఆపలేకపోయాయని ఎపి కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు చెప్పారు. విధానాలు మారినప్పుడే ఆత్మహత్యలు ఆగుతాయన్నారు. కౌలు రైతులకు రుణాలు, ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని పి జమలయ్య, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఎపికి కేటాయించిన కృష్ణా జలాలను రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పునఃపంపిణీని వ్యతిరేకించాలని ఆళ్ల గోపాలకృష్ణ, కేరళ తరహాలో కేంద్రం రైతు రుణ విమోచన చట్టం తేవాల్సిన ఆవశ్యకత ఉందని ఎపి రైతు సంఘం నేత వై కేశవరావు, ప్రభుత్వ స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని శ్రామిక మహిళ రాష్ట్ర నేత కె ధనలక్ష్మి, మోడీ ప్రభుత్వ విధానాలతో చిన్న, సన్నకారు రైతులు సేద్యం సాగించలేక చితికిపోతున్నారని ఎపి రైతుసంఘం అధ్యక్షులు వి క్రిష్ణయ్య చెప్పారు. మొదటి రోజు ధర్నాలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు చెందిన పలువురు నాయకులు ప్రసంగించారు. తొలుత ఆహ్వానితులను వై కేశవరావు వేదిక మీదికి ఆహ్వానించారు. ఐలు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అజయ్‌కుమార్ నేతృత్వంలో లాయర్లు ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఢిల్లీ రైతు ఉద్యమంలో, లఖింపూర్‌ఖేరి ఘటనలో, ఇటీలికాలంలో రైతు పోరాటాల్లో అశువులు బాసిన వారికి, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్, రైతు ఉద్యమ నేత ఎం శంకరయ్య, ఎర్నేని నాగేంద్రనాథ్, చెరుకూరి వీరయ్య మృతికి సంతాపం తెలుపుతూ ఎపి రైతుసంఘం నేత కెవివి ప్రసాద్ తీర్మానం ప్రవేశపెట్టారు. మహాధర్నాలో ప్రజానాట్యమండలి, ఎపి ప్రజానాట్యమండలి, అరుణోదయ సాంస్కృతిక మండలి కళాకారులు ఆలపించిన గేయాలు, కళా రూపాలు ధర్నాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి కూడా కొనసాగాయి.

మహాధర్నాలో కవితాగానం

దేశానికి హాని చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా తలపెట్టిన కార్మిక, కర్షక రెండు రోజుల మహాధర్నా విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో సోమవారం ప్రారంభమైంది. వేలాదిమంది పాల్గొన్న ఈ ధర్నాకు సంఘీభావంగా కవులు, రచయితలు కవితాగానం చేశారు. కేంద్ర అనుసరిస్తోన్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ.. కవులు తమ గొంతు వినిపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కవితలను వినిపించారు. తొమ్మిది సంవత్సరాల బాలుడు చంద్రహా తన తొలి కవితను వేదికపై వినిపించాడు. సూర్య చంద్రులు లేకపోవడం ఎలాగో, కార్మికులు, కర్షకులు లేకపోతే అలాగ అంటూ తను చదివిన కవిత ప్రేక్షకులను ఆకట్టుకుంది. అసంఘటిత కార్మికులకు మద్దతుగా, స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా, ప్రజలను చీల్చుతున్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా కవులు తీవ్ర కంఠంతో కవితలు వినిపించారు. కథా రచయిత్రి ఉషారాణి ఈ మహాధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి వొరప్రసాద్ సమన్వయం చేయగా, ప్రముఖ కవులు కొండపల్లి మాధవరావు, మందరపు హైమావతి, అరసవల్లి కృష్ణ, దివి కుమార్, వైష్ణవిశ్రీ, కలిమిశ్రీ, శాంతిశ్రీ, అమూల్య చందు, శిఖా ఆకాష్, తంగిరాల సోని, గడ్డం విజయరావు, గోళ్ల నారాయణరావు, కెఎక్స్ రాజు, సరికొండ నర్సింహారాజు, రెడ్డి శ్రీనివాసరావు తదితర కవులు తమ కవితలను వినిపించారు.

డిసెంబర్ నుంచి చంద్రబాబు ప్రచారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మరలా పూర్తిస్థాయి రాజకీయ కార్యక్రమాల్లో అడుగుపెట్టనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సెప్టెంబర్ 9న అరెస్టయిన ఆయన సుమారు 3 నెలల తరువాత ప్రజానీకంలోకి రానున్నారు. ఈ కేసులో 53 రోజులపాటు రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఈ నెల 1న వైద్యం కోసం బైయిల్‌పై వచ్చి హైదరాబాద్‌లో కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. హైకోర్టు ఈ నెల 20న రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో డిసెంబర్ నుంచి పూర్తిస్థాయి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ నెల 30న తిరుపతి వెళ్లనున్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి డిసెంబర్ 1న తిరుమల దర్శనం చేసుకోనున్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి విజయవాడ దుర్గగుడి, విశాఖపట్నంలోని సింహాచలం దేవస్థానం, శ్రీశైలం దేవస్థానాలకు వెళ్లనున్నారు. ఆలయాల దర్శనాల అనంతరం డిసెంబర్ మొదటి వారంలో రాజకీయ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జిల్లాల్లో పర్యటిస్తారని పార్టీ నాయకులు చెబుతున్నారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని కొనసాగిస్తారని అంటున్నారు. మరోపక్క చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కూడా నిజం గెలవాలి కార్యక్రమాన్ని కొనసాగించే అవకాశాలు ఉంటాయని నాయకులు చెబుతున్నారు.

ఢిల్లీలో చంద్రబాబుకు స్వాగతం పలుతున్న టిడిపి నేతలు

ఢిల్లీకి వెళ్లిన బాబు

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యేందుకు చంద్రబాబు సోమవారం ఢిల్లీ వెళ్లారు. టిడిపి ఎంపిలు కనకమేడల రవీంద్ర, కేశినేని నాని, కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆయనకు స్వాగతం పలికారు. మంగళవారం అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకోనున్నారు.

బాబు పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసులో ముందస్తు బెయిల్ కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో సోమవారం వాద ప్రతివాదనలు ముగిశాయి. తీర్పును తర్వాత వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు వెల్లడించారు. చంద్రబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సిఐడికి ఆదేశాలు జారీ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో తమ పార్టీ నేతల డిస్టలరీ, బార్లకు లబ్ధి చేకూర్చడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.వేల కోట్లు మేర నష్టం వాటిల్లిందని బ్రేవరేజ్ కార్పొరేషన్ ఎమ్‌డి వాసుదేవరెడ్డి సిఐడికి ఫిర్యాదు చేశారు. చంద్రబాబు, కొల్లు రవీంద్ర, తదితరులను నిందితులుగా పేర్కొంటూ సిఐడి కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టేయాలంటూ చంద్రబాబు, రవీంద్ర వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాఖ్యలపై గతంలోనే వాదనలు ముగిశాయి. సోమవారం రాతపూర్వక వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు, చంద్రబాబు, రవీంద్రపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సిఐడికి ఆదేశాలు జారీ చేసింది.

ఎన్నికల కోసం సచివాలయ ఉద్యోగులు !

- ఒక్కో సచివాలయానికి ఒక్కొక్కరు చొప్పున గుర్తింపు
- సిఎంఒలోని కీలక ఉద్యోగి కసరత్తు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2024 ఎన్నికలకు అధికార పార్టీ సన్నద్ధమవుతోంది. ఎన్నికల కోసం సచివాలయ ఉద్యోగులను పావులుగా వాడుకునేందుకు ప్రణాళిక రచిస్తోంది. నాలుగు రోజుల కిందట సచివాలయాలకు సంబంధించిన సంఘం నాయకులు, వైసిపికి అనుకూలంగా ఉండే ఉద్యోగులను తాడేపల్లిలోని ఓ కార్యాలయానికి పిలిపించారు. ఈ సందర్భంగా సిఎంఒలోని ఓ ఉద్యోగి.. సచివాలయ ఉద్యోగులను రాష్ట్రంలో అన్నీ తానై చక్రం తిప్పుతున్న ఓ నేత వద్దకు తీసుకెళ్లినట్లు సమాచారం. అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న ఉద్యోగులను గుర్తించేందుకు ఒక్కో గ్రామ, వార్డు సచివాలయానికి ఒక్కో ఉద్యోగి పేరును సూచించాలని కోరినట్లు తెలిసింది. మండల, జిల్లా స్థాయిల్లో ఒక్కొక్కరిని సూచిస్తే.. అటువంటి వారికి బాధ్యతలు అప్పజెప్పేందుకు అధికార పార్టీ సరంజామాను సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బాధ్యతలు తీసుకున్న ఉద్యోగి వారి సచివాలయంలోని మిగిలిన ఉద్యోగులను కలుపుకుని రావడంతోపాటు వారు పనిచేస్తున్న ప్రాంతంలోని ఓటర్లకు కౌన్సెలింగ్ చేసి రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఓట్లు పడేలా మోటివేట్ చేసే బాధ్యతలను వీరికి అప్పజెప్పేందుకు ఈ తతంగమంతా అని ఉద్యోగుల్లో చర్చ నడుస్తోంది. సచివాలయ ఉద్యోగుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు, త్వరితగతిన ప్రమోషన్లు ఇచ్చేందుకు సహకరిస్తామని, తాము అస్సైన్ చేసిన ప్రక్రియను కూడా వేగవంతంగా చేపట్టాలని సిఎంఒలోని ఓ ఉద్యోగి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నాయకులకు చెప్పినట్లు తెలిసింది.

ఎలుగుబంటి దాడిలో సంరక్షకుడు మృతి

(మొదటిపేజీ తరువాయి)

కనిపించలేదు. అదే సమయంలో నైట్ క్రాల్ నాలుగు గేట్లూ తెరిచి ఉండడాన్ని ఆయన గమనించారు. ఆ ప్రాంతంలో వెతకగా నగేష్ విగతజీవిగా కనిపించారు. నగేష్ మృతి చెందిన విషయాన్ని జూ అధికారులు గోప్యంగా ఉంచారు. మధ్యాహ్నం తరువాత విషయం తెలియడంతో మీడియా ప్రతినిధులు జూ పార్కుకు చేరుకున్నా చాలాసేపు వరకు వారిని అధికారులు లోపలకు అనుమతించలేదు. జూ పార్కులో ప్రమాదకరమైన జంతువుల సంరక్షణలో అనుభవజ్ఞులైన యానిమల్ కీపర్లను ఉంచకపోవడంతోనే ఈ ఘటన జరిగి ఉండవచ్చుని అనుమానిస్తున్నారు. జంతువుల నైట్ క్రాల్స్‌లో సిసి కెమెరాలు అమర్చకపోవడంతో ఈ ఘటన ఎలా జరిగిందో తెలుసుకోలేకపోతున్నారు.

ఆహార సబ్సిడీకి భారీ బకాయిలు

- **రూ: 17,052 కోట్లు రావాలని తేల్చిన అధికారులు**

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

చేసిన పనులకే కాకుండా... సబ్సిడీలకు కూడా సొమ్ములు ఇవ్వకపోవడంతో అనేక శాఖలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇందులో ప్రధానంగా పౌర సరఫరాలశాఖ ముందు వరుసలోఉన్నట్లు సమాచారం.

ఏళ్ల తరబడి తమకు రావాల్సిన సబ్సిడీ నిధులు రాకపోవడంతో అప్పులు చేసి మరీ లబ్దిదారులకు ఇవ్వాల్సివస్తోందని, ఫలితంగావడ్డీ భారం కూడా పెరిగిపోతోందని అధికారులు చెబుతున్నారు.

పౌర సరఫరాలశాఖ పరిధిలోని పలు పథకాలకు అందించే సబ్సిడీ కింద ఏకంగా 17,052 కోట్ల రూపాయమ వరకు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు అందించే బియ్యం సబ్సిడీ బకాయిలే 11,291 కోట్లు ఉన్నట్లు సమాచారం, వీటిల్లో పాత సంవత్సరాల బకాయిలు కూడా ఎక్కువగానే ఉన్నాయని ఆ శాఖ అధికారులు వివరిస్తున్నారు. అలాగే కేంద్రం నుంచి వచ్చే పథకాల నిధులకు జమచేయాల్సిన రాష్ట్ర వాటా సబ్సిడీ నిధులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని అంటున్నారు. ఈ ఏడాదికి సంబంధించి కేంద్ర సాయం కింద వచ్చే నిధులకు రాష్ట్ర వాటాగా రూ. 105 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. అలాగే 2018-19 సంవత్సరానికిగాను రాష్ట్ర నిధులపై వడ్డీ 11 కోట్లు, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలోని తొలి నాలుగు విడతలకు 4,098 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఇదే విధంగా వేస్ అండ్‌మీన్స్, నిత్యావసరాల సరఫరా చేసినందుకు ఐసిడిఎస్ నుంచి, విద్యార్థుల కోసం బియ్యం సరఫరా చేసినందుకు కూడా నిధులు రావాల్సి ఉంది.

ఇక పలు తుపానుల సమయంలో ప్రజలను ఆదుకునేందుకు సరఫరాచేసిన బియ్యం, పప్పు దినుసులు నిధులు రావాల్సి ఉంది. చివరకు కొవిడ్ సమయంలో పేదలకు ఆదుకునేందుకు ఇచ్చిన సరుకుల నిధులు కూడా రాలేదని చెబుతున్నారు..

రావాల్సిన నిధుల వివరాలు (రూ. కోట్లలో)

రంగం	నిధులు
బియ్యం సబ్సిడీ	11,292
కేంద్రసాయానికి రాష్ట్ర వాటా	105
రాష్ట్ర సాయంపై వడ్డీ	11
పిఎంజికెఎవైపై రాష్ట్ర వాటా	4,098
వేస్ అండ్ మీన్స్	90
ఐసిడిఎస్ నుంచి	611
విద్యా శాఖ నుంచి	553
తుపానులు, కొవిడ్ కోసం	113
సంక్షేమశాఖల నుంచి	179
మొత్తం	**17,052**

వైసిపిలో చేరిన మాచెర్ల టిడిపి మాజీ ఇన్‌ఛార్జి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పల్నాడు జిల్లా మాచెర్ల నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌ఛార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి సోమవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. క్యాంపు కార్యాలయంలో సిఎం వైఎస్ జగన్ ఆయనకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చలమారెడ్డితోపాటు టిడిపి స్థానిక నాయకులు కె శ్రీనివాసరెడ్డి, కె రామచంద్రారెడ్డి, కె వెంకటేశ్వరరెడ్డి, కె షణ్ముఖ్‌రెడ్డి, వి శంకర్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మాచెర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

యువ వైద్యుడి ఆత్మహత్యకు జగన్‌దే బాధ్యత

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాకినాడలో యువ వైద్యుడు శివకిరణ్ ఆత్మహత్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే బాధ్యత అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ఆరోపించారు. వైసిపి నేతల భూ దాహానికి ఇంకెంతమంది బలికావాలని సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. భూ కబ్జాలు చేయడం, దోచుకుని దాచుకోవడంలో వైసిపి నేతలు జగన్‌ను ఆదర్శంగా తీసుకుని ఎంతకైనా బరితెగిస్తున్నారని విమర్శించారు. శివకిరణ్ నుంచి భూమి కొనుగోలు చేసిన మాజీ మంత్రి కన్నబాబు సోదరుడు కల్యాణ్ కృష్ణ, అనుచరుడు పెదబాబు, పిఎ బాలాజీ సకాలంలో డబ్బులు తిరిగి చెల్లించలేదని తెలిపారు. డబ్బులు గానీ, దస్తావేజులైనా తిరిగి ఇమ్మని ప్రాధేయపడిన వైద్యుడిపై అధికార మదంతో బెదిరింపులకు పాల్పడటం జగన్ నియంత పాలనలోనే సాధ్యమవుతోందని విమర్శించారు. వైసిపి నేతల వేధింపులు తట్టుకోలేక కిరణ్ ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఫిర్యాదు చేసిన కిరణ్ తల్లిపై వైసిపి నేతలు ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గమన్నారు. జరిగిన ఘటనపై జగన్, కన్నబాబు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- 2024 డైరీ ఆవిష్కరణలో బొప్పరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ మొదటి వార్షికోత్సవ సమావేశం విజయవాడలోని రెవెన్యూ భవన్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ సంస్థ 2024 డైరీని ఆవిష్కరించారు. అనంతరం బొప్పరాజు, సంక్షేమ సంస్థ అధ్యక్షులు ఆర్లయ్య మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎనర్జీ అసిస్టెంట్లు నియామకం గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ద్వారా జరిగిందని, కానీ వారి విధులు డిస్కమ్‌ల ద్వారా అందిస్తూ గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో దాదాపు 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, 200 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారని అన్నారు. సచివాలయ పరిధిలో విధులకు హాజరయ్యే విధంగా, జీత భత్యాలు కూడా సచివాలయ డిడిఒ 010 పద్దు ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏడుగురు కాశ్మీరీ విద్యార్థులపై యుఎపిఎ అభియోగాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ పోలీసులు ఏడుగురు కాశ్మీరీ విద్యార్థులపై యుఎపిఎ కింద కేసు నమోదు చేశారు. ఇటీవల జరిగిన క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ సందర్భంగా పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేసినందుకు వారిపై ఈ కేసు నమోదైంది. వీరు గండేర్‌బల్‌లోని షేర్ ఎ కాశ్మీర్ యూనివర్శిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుతున్నారు. అదే వర్శిటీలో చదువుతున్న పంజాబ్‌కి చెందిన మరో విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. విద్యార్థులపై యుఎపిఎ అభియోగాలను ఉపసంహరించాలని జమ్ము కాశ్మీర్ విద్యార్థి సమాఖ్య కేంద్ర హోం మంత్రి అమిత్ షాను, లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరింది.

మిర్యాలగూడలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి మద్దతుగా రోడ్‌షోలో పాల్గొన్న సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి

గద్వాల్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతున్న ఆ పార్టీ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ

సంగారెడ్డిలో జరిగిన ప్రజాఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న బిఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖరరావు

తారా స్థాయికి ప్రచారం

- తెలంగాణలో వివిధ పార్టీల అతిరథ మహారథులు మకాం
- ప్రజా సమస్యలే అజెండాగా సిపిఎం
- నేటితో ముగియనున్న ప్రచారం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో
తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నా... తెలంగాణ రాజకీయంపైనే దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ కంటే తెలంగాణ చిన్న రాష్ట్రమైనా జాతీయ రాజకీయాలను తెలంగాణ ఫలితాలు ప్రభావితం చేస్తాయని అందరూ భావిస్తున్నారు. అందుకే బిజెపి, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలతో సహ అధికార బిఆర్ఎస్, ఎంఐఎం, బిఎస్‌పి పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి పోలింగ్ రోజు వరకూ ఎత్తుకుపైఎత్తులు వేస్తూ ఎవరికి వారు పైచేయి సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. కొద్ది రోజుల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఈ ఐదు రాష్ట్రాల పోలింగ్‌ను రిహార్సల్స్‌గా భావిస్తుండడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జత కట్టిన సిపిఐ, ప్రజాపోరాటాలనే నమ్ముకుని ఒంటరిగా బరిలోకి దిగిన సిపిఎం, ప్రజాపంథా, న్యూడెమొక్రసీలు కూడా తమ అజెండాలతో ప్రజల దగ్గరకు వెళ్తున్నాయి. బూర్జువా పార్టీల హామీలు, విధానాల్లో వాస్తవాలను వివరిస్తూ అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి నమూనాలను వివరిస్తున్నాయి. సిపిఎం బరిలో ఉన్న 19 నియోజకవర్గాల్లో అక్కడి ప్రజా సమస్యలపై ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలపై సిపిఎం చేసిన ప్రజా ఉద్యమాలను ప్రజలకు వివరిస్తున్నారు. సిపిఎం అగ్ర నాయకులు సీతారాం ఏచూరి, బృందా కరత్, బివి రాఘవులు, సుభాషిణీ అలీ, త్రిపుర మాజీ సిఎం మాణిక్ సర్కార్, మాజీ ఎంపి పి.మధు తదితరులు ప్రచారం నిర్వహించారు. డబ్బే కేంద్రంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో కూడా ఎర్రజెండా పార్టీలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దళితులు, బిసిలపై బిఎస్‌పి ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆ పార్టీ అధినేత్రి మాయావతి తమ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు.

బిఆర్ఎస్ మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం పాతబస్తీలోని ఏడు స్థానాలతో పాటు రాజేంద్ర నగర్, జూబ్లిహిల్స్‌లో కూడా బరిలో ఉంది.

బిఆర్ఎస్ నేతల్లో గుబులు

స్థానిక సర్వేలు అటుఇటుగా ఉన్నా బిఆర్ఎస్ నేతల్లో భయం స్పష్టంగా కనిపిస్తోంది. సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీశ్, కవిత మాత్రమే రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా బిఆర్ఎస్సే తెలంగాణకు రక్ష అంటూనే గత పదేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో పరిస్థితి అనుకూలంగా లేదని సర్వే రిపోర్టులు తేల్చడంతో కెసిఆర్ నష్ట నివారణ చర్యల్లో నిమగ్నమయ్యారు.

కాంగ్రెస్ ఆశలు

కర్ణాటక ఫలితాలు తెలంగాణ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని కాంగ్రెస్ పార్టీ ఆశగా ఉంది. గత అనుభవాల దృష్ట్యా పార్టీ హైకమాండ్ తీసుకున్న జాగ్రత్తలు, టికెట్ల కేటాయింపు, నాయకుల్లో వచ్చిన మార్పు, ప్రభుత్వ వ్యతిరేకత, పార్టీ వీడి వెళ్లిపోయిన నాయకులు తిరిగిరావడం వంటివి కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది. ఆరు గ్యారెంటీల స్కీమ్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, నిరుద్యోగ సమస్యతోపాటు బిజెపితో మిలాఖత్‌పై ఆ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, సోనియా ప్రియాంక, ఖర్గే, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బగేల్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారనే అంచనాలతో కాంగ్రెస్ పార్టీ ఉంది.

పట్టుమని పది సీట్లు లేవు... మరి సిఎం ఎలా?

బిజెపి మేనిఫెస్టో హామీల నుంచి ప్రచారంలో ఆ పార్టీ హేమాహేమీల ఉపన్యాసాలు విని తెలంగాణ ఓటర్లు నవ్వుకుంటున్నారు. బిజెపికి పట్టుమని పది సీట్లు కూడా రావు కానీ, ప్రభుత్వాన్ని ఏ విధంగా ఏర్పాటు చేస్తారు? బిసి నేతను సిఎం ఎలా చేస్తారు? అని ప్రశ్నిస్తున్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డా, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు ఇక్కడే మకాం వేసి మేమే గెలుస్తున్నామంటూ ఊదరగొడుతున్నారు.

స్వప్రయోజనాల కోసం బిజెపితో బిఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందన్న ప్రచారం రాష్ట్రమంతటా జోరుగా సాగుతోంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఐదు పర్యాయాలు తెలంగాణలో పర్యటించిన మోడీ పది బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ప్రచారానికి మంగళవారం చివరిరోజు కావడంతో ఆయా పార్టీల క్యాడర్ అంతా పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించింది.

'శ్రీవారి' సేవలో ప్రధాని మోడీ

ప్రజాశక్తి- తిరుమల
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుమలలో వెంకటేశ్వరస్వామిని సోమవారం దర్శించున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాని కొద్దిసేపు ఆలయంలో గడిపారు. ఆ తర్వాత ఆలయ పండితుల నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. శ్రీవారి ఆలయానికి వచ్చిన మోడీకి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మహాద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆయన, టిటిడి ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి పట్టువస్త్రంతో ప్రధానిని సత్కరించారు. తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం, 2024 టిటిడి కేలండర్, డైరీలను టిటిడి అధికారులు మోడీకి అందజేశారు. షెడ్యూల్ సమయం కంటే అర్ధగంట ముందే శ్రీవారిని మోడీ దర్శించుకున్నారు. అనంతరం అతిథి గృహానికి చేరుకున్నారు. మోడీ పర్యటన దృష్ట్యా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమల, తిరుపతి పర్యటన అనంతరం తిరుగు పయనమైన ప్రధాని మోడీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి సాదర వీడ్కోలు పలికారు. తిరుపతి నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని తెలంగాణకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లారు.

28 ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లకు నేడు సిఎం శంకుస్థాపన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 28 ఎపి ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించనున్నారని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పేర్కొన్నారు. వీటితోపాటు కడపలో 750 మెగావాట్ల(మెవా) సోలార్ ప్రాజెక్టు, అనంతపురంలో 100 మెగా సోలార్ ప్రాజెక్టులను ప్రారంభిస్తారని తెలిపారు. విజయవాడలోని విద్యుత్‌సౌధలో సోమవారం వీటిపై సమీక్ష నిర్వహించారు. రూ.3,100 కోట్ల విలువైన సబ్‌స్టేషన్లలో 16 స్టేషన్లకు శంకుస్థాపన చేస్తారని, 12 స్టేషన్లను ప్రారంభిస్తారని విజయానంద్ పేర్కొన్నారు. కర్నూలు, నంద్యాల, కడప, సత్యసాయి, ప్రకాశం, గుంటూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలో 132/33కెవి, 220/132కెవి, 400/132 కెవి సామర్థ్యాలతో సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెన్‌కో ఎమ్‌డి, ట్రాన్స్‌కో జెఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి బి మల్లారెడ్డి, మూడు డిస్కాంల సిఎమ్‌డిలు ఐ పృథ్వీతేజ్, జె పద్మజనార్ధన రెడ్డి, కె సంతోషరావు, సోలార్ పవర్ కార్పొరేషన్ ఎమ్‌డి కమలాకర్‌బాబు, ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఎవికె భాస్కర్, ఫైనాన్స్ డైరెక్టర్ టి వీరభద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులుగా వైవిబి రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా బిర్రు ప్రతాప్ రెడ్డి ఎన్నికయ్యారు. తిరుపతిలో శని, ఆదివారాల్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఈ ఎన్నిక జరిగిందని సోమవారం ఒక ప్రకటన ద్వారా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ సర్పంచులు, ఎంపిటిసిలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వినుకొండ బ్రాంచి, పల్నాడు జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదార్లులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 04-12-2023, సోమవారం, సా॥ 4.00 గంటలకు బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదార్లు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సం.	ఖాతా నెం.	ఋుణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		చిన్నాపురం బ్రాంచి	
1.	197930100054017	శ్రీమతి షేక్ మస్తాన్‌బీ, భర్త : సైదా, హెచ్.నెం. 29-2376, సీతయ్య నగర్, వినుకొండ.	24.00

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు **రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. **2)** వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. **3)** ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు కాపీలను సమకూర్చవలెను.

ది. 01-11-2023 సం/- అధీకృత అధికారి

15 నుంచి ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

- వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి
డిసెంబర్ 15, 16, 17న కర్నూలులో నిర్వహించే ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం నాయకులు కోరారు. నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల వాల్ పోస్టర్‌ను, ఆహ్వాన సంఘం కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.తిక్కారెడ్డి మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించుకునేందుకు ఈ సమావేశాలు తోడ్పడతాయన్నారు. రైతులకు వనరులు కల్పించే స్థితిలో రాజకీయ పార్టీలు లేవని, ప్రాజెక్టుల కోసం పోరాటం చేస్తోన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. 20 ఎకరాలున్న రైతులు కూడా వలస పోతున్నారని, అప్పులు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ ఆగ్రోస్ అధినేత వాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. రైతే దేశానికి వెన్నెముక అనేది మాటల వరకే పరిమితమైందన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆహ్వాన సంఘం నాయకులు

సంక్షోభం నుంచి రైతులను సంక్షేమం వైపు తీసుకొచ్చేందుకు ఈ సమావేశాలు తోడ్పడతాయని తెలిపారు. రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ యోగ్యమైన భూమి నిరుపయోగంగా మారిపోతోందన్నారు. ప్రభుత్వాల బాధ్యతను గుర్తు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఎన్.శమంతకమణి మాట్లాడుతూ.. ఎరువులు, విత్తనాలు కల్తీ అయిపోతున్నాయని, వాటిని కొని రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి, ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా 15న నగరంలోని పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నామని, ఈ సభలో కేరళ ఆర్థిక శాఖ మంత్రి కె.బాలగోపాల్, ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్‌మొల్ల హాజరవుతారని తెలిపారు. ఆహ్వాన సంఘం సభ్యులు పి.నిర్మల, డి.గౌస్ దేశాయ్, కెవి.నారాయణ, పిఎస్.రాధాకృష్ణ, బి.రామాంజనేయులు పాల్గొన్నారు.

భూ కుంభకోణాలపై న్యాయవిచారణ

ఒంగోలు కలెక్టరేట్ వద్ద సిపిఎం, సిపిఐ ధర్నాలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్
ఒంగోలులో నకిలీ స్టాంపులు, భూ కుంభకోణాలు, భూ ఆక్రమణలుపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ నాయకులు సోమవారం ధర్నా చేపట్టారు. భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ.. ఒంగోలులో నకిలీ స్టాంపులు భూ కుంభకోణాలు, భూఆక్రమణలపై సిట్ విచారణ జరుగుతోందని, విచారణలో భూములకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారన్నారు. దీంతో భూమి ఆక్రమణకు గురైన బాధితులకు న్యాయం జరగడం లేదని తెలిపారు. అధికార పార్టీ అండదండలతో పోలీస్ స్టేషన్‌లో కొన్ని కేసుల్లో రాజీ జరుగుతోందన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూముల కోల్పోయిన బాధితులకు వెంటనే భూమిని

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వామపక్షాల నేతలు

అప్పగించాలని కోరారు. నకిలీ స్టాంపుల తయారీదారులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్.చౌదరి మాట్లాడుతూ.. అక్రమ జిపిలు చేసిన రిజిస్ట్రేషన్ అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులును కలసి భూ ఆక్రమణలపై ఫిర్యాదు చేశారు.

మరింత ప్రియం కానున్న మారుతి కార్లు

- ఆడి కార్లు మరింత ఖరీదు
- ముడి సరుకుల వ్యయాల ఎఫెక్ట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తమ వాహనాలను ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు లగ్జరీ కార్ల కంపెనీ ఆడి కూడా ధరలను హెచ్చించనుంది. వచ్చే కొత్త ఏడాది జనవరి నుంచి ధరల పెంపు అమల్లోకి వస్తుందని ఇరు కంపెనీలు వేరు వేరు ప్రకటనల్లో తెలిపాయి. ద్రవ్యోల్బణం, ముడి సరకు ధరలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మారుతి సుజుకి పేర్కొంది. జనవరి నుంచి ఈ ధరల పెంపు వర్తిస్తుందని సోమవారం ఆ కంపెనీ రెగ్యులేటరీ వెల్లడించింది. మారుతి విక్రయిస్తున్న ఆల్టో నుంచి ఇన్‌విక్టో వరకు ధరల శ్రేణీ రూ.3.54 లక్షల నుంచి రూ.28.42 లక్షలుగా ఉన్నాయి. నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో తమ వాహన ధరలను 2 శాతం పెంచుతున్నట్లు ఆడి వెల్లడించింది. ఈ నిర్ణయం జనవరి 1నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ముడి సరుకుల ధరల పెరుగుదలకు తోడు డీలర్ల మనుగడ కోసం ధరలను పెంచాల్సి వచ్చిందని ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. ఆడి కార్ల ధరలు రూ.42.77 లక్షల నుంచి రూ.2.22 కోట్ల మధ్య ఉన్నాయి.

విద్యుత్ బస్ అమ్మకాలు పెరగొచ్చు : ఇక్రా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశంలోని మొత్తం బస్సుల అమ్మకాల్లో విద్యుత్ బస్సుల వాటా 11-13 శాతానికి చేరొచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది.

అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇవి బస్సులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటుగా కొన్ని సంస్థలకు గడువు లక్ష్యాలను నిర్దేశించడంతో వీటి అమ్మకాలు పెరగనున్నాయని పేర్కొంది. గడిచిన 2022-23లో ఇవి బస్‌ల వాటా 7 శాతంగా ఉందని వెల్లడించింది. ఇ-బస్‌ల తయారీకి ప్రభుత్వాలు సబ్సిడీలు ఇవ్వడం, టెక్నాలజీ, పెట్టుబడుల వ్యయం తగ్గడంతో ఈ రంగానికి మద్దతు లభిస్తుందని ఇక్రా పేర్కొంది.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2023-24 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 22/11/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-12-2023 as shown below:

Br. Anakapalle:Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, Andhra Pradesh - 531 001, Ph. No.08924-222910:- 13536400036032,13536400036040,13536400034425.
Br. Anantapur : Ganesham Enclave, Ground Floor, Old no: 18-77,TS No:1924-1&1925, Uma Nagar, Old Town, Ananthapur, Andhra Pradesh - 515 001 Ph. No. 9515301985 :- 23416400000593,23416400002243,23416400002714,23416400003761.
Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari Disrict, Andhra Pradesh- 534 202, Ph no. 08816 231000 :- 22796400039738,22796400040439,22796400040546,22796400036692,22796400029408,22796400026677,22796400045388,22796400046105.
Br. Budampadu : Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur, Andhra Pradesh - 522017 22486400049743,22486400049719,22486400049727,22486400049735,22486400044991,22486400044876,22486400044868.
Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no.0891-2709828 :- 16876400029570,16876400032046,16876400030982,16876400039256,16876400045071,16876400038191,16876400038464,16876400040304,16876400044660.
Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari- 533 001, Ph no. 0884-2363611 :- 16266400095443,16266400098611,16266400098033,16266400099924,16266400101308,16266400099585,16266400098082,16266400101324,16266400101290,16266400097076,16266400094370,16266400099411,16266400096706,16266400098025,16266400097498,16266400101100,16266400099890,16266400101159.
Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore, Andrapradesh- 524 001 :- 16686400035042,16686400035380,16686400037006,16686400034540.
Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163 :- 11526400080645,11526400058146,11526400087079,11526400093572,11526400087640,11526400079803,11526400090230,11526400091451,11526400093986,11526400076668,11526400093234,11526400091469,11526400083342,11526400080967,11526400042777,11526400086576,11526400083359,11526400087053,11526600002159,11526400073293,11526400087475,11526600002837,11526100554311,11526400061850,11526400073905,11526400077369,11526400050846,11526400074176,11526400077864,11526400082914,11526400090495,11526400088119,11526400088317,11526400085438,11526400077534,11526400091246,11526400068517,11526400088275,11526400077542,11526400087897,11526400068756,11526400080538,11526400066545,11526400088705,11526400086675,11526400092632,11526600003108,11526400091055,11526400086683,11526400093473,11526400087855,11526400091063,11526400087988,11526400094331,11526400088655,11526400069960,11526400094182,11526400087061,11526400092731.
Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada, Krishna, Andhra Pradesh-520 010, Ph no.0 866-24775442:-14606400134852,14606400185698,14606400170443,14606400180236,14606400167225,14606400185912,14606400170492,14606400180244,14606400168033,14606400185920,14606400171045,14606400180251,14606400173454,14606400186258,14606400178891,14606400180459,14606400173462,14606400186753,14606400179279,14606400180681,14606400177315,14606400187512,14606400179287,14606400180699,14606400177323,14606400188502,14606400179303,14606400180855,14606400179311,14606400189484,14606400179394,14606400181341,14606400181796,14606400191456,14606400179402,14606400181580,14606400183305,14606400160295,14606400179683,14606400181606,14606400184022,14606400166037,14606400179709,14606400181614,14606400184634,14606400168306,14606400179717,14606400181804,14606400185482,14606400169882,14606400179725,14606400183313.
Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356400018448,12356400020485,12356400020519,12356400021756,12356400019453,12356400019461,12356400019479,12356400019388,12356100490665,12356100490640,12356100490657,12356400019966,12356400021962,12356400024628.
Br. Visakhapatnam / NAD : Door No. 58-1-426, S. No. 23/1D1, Shanthi Nagar, Butchirajupalem, NAD - Kotha Road, Visakhapatnam, Andhra Pradesh - 530009 :- 23976400004739, 23976400004747, 23976400005389, 23976400005561, 23976400003244, 23976400003145.
Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur, Andrapradesh- 522 503 :- 22506400034054,22506400033718,22506400033759,22506400032504,22506400032413,22506400032959,22506400033031,22506400034849,22506400033650.
Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400019954,22786400020044.
Br. Chittoor : 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor- 517 001, Ph no.0 8572-229177 :- 16736400083870,16736400083862,16736400075504.
Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur - 522 002, Ph no. 0863-2332277 :-16716400046218,16716400070366,16716400047125,16716400070622,16716400061746,16716400071349,16716400070846,16716400071356,16716400059773,16716400071364.
Br. Narukullapadu: D NO: 3-106, Gandhi omma Veedhi, Narukullapadu Village, Amaravathi Mandal, Guntur- 522016, Ph no. 08500228484 :- 22846400006102. **Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :-** 16836400061916,16836400061742,16836400066378.
Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151, Ph.No. 086628 22080 :- 22636400041732,22636400048265,22636400051780,22636400047630,22636400038167,22636400045477.
Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101, Ph No. 91-883-2461457 :- 13416400035823,13416400032150,13416400029966,13416400035112,13416400035120,13416400040369,13416400040377,13416400031509,13416400034677,13416400034834,13416400038512,13416400033844,13416400038850,13416400041698,13416400030279,13416400028687.
Br. Vizianagaram : Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446400001200,23446400010177,23446400007686.
Br. Srikakulam: D.No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh-532 001 Ph. No. 7012045140:- 23436400002647,23436400005939,23436400008800,23436400010392,23436400003470,23436400007935,23436400008818,23436400010541,23436400003488,23436400008123,23436400009253,23436400011168,23436400003835,23436400008214,23436400009402,23436400014105,23436400005251,23436400008222,23436400009501,23436400014584,23436400005889,23436400008263,23436400009519.
Br. Ongole: Sukhadhamam, D.NO. 5-35/1, Opp. Power Office, Kurnool Road, Ongole, Prakasam, Andhra Pradesh-523 002:- 13516400033023,13516400033031,13516400032918,13516400031035,13516400031043,13516400031084,13516400033163.
Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur, AP- 522 503 Ph: 08645 259113 :- 22866400025456,22866400025621,22866400025191,22866400025209,22866400022727,22866400025258.

Bangalore 27-11-2023 Vice President & Zonal Head

సంపాదకీయం

పరిష్కారం దొరికేనా ?

ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులు ఆందోళనకరంగా మారుతున్నాయి. అమెజాన్ అటవీ ప్రాంతం సైతం కరువు కోరల్లో చిక్కుకోవడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఒక్క మాటలో చెప్పాలంటే భూగోళం మీద వీటి ప్రభావం పడని ప్రాంతమంటూ లేదు. రానున్న రోజుల్లో ఈ దుస్థితి మరింత ఘోరంగా మారనుందని ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) తాజాగా హెచ్చరించింది. ఇటీవల విడుదల చేసిన 'విపత్తుల నివేదిక-2023'లో యావత్తు ప్రపంచం ముప్పు వైపు దూసుకుపోతున్న తీరును సోదాహరణంగా వివరించింది. మానవాళితో పాటు సమస్త జీవరాశి అంతానికి దారితీస్తున్న విధానాలను మార్చుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించింది. ఆ సంస్థ నేతృత్వంలోని భాగస్వామ్య దేశాల 28వ వాతావరణ సదస్సు (కాప్-28) గురువారం (30వ తేదీ) నుండి దుబాయ్‌లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సూచన ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఇటువంటి సూచనలను యుఎన్ఓ చేయడం ఇదే మొదటిసారి కాదు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు వాటిని బేఖాతరు చేయడమూ కొత్త కాదు. ఆ కారణం చేతనే ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తున్న వాతావరణ సదస్సులు విఫల సదస్సులుగా అపప్రదను మూటకట్టుకున్నాయి. వివిధ దేశాల నుండి ఇప్పటికే అందుతున్న సంకేతాల ప్రకారం గత అనుభవాలే మరోసారి పునరావృతమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ధనిక దేశాలను కట్టడి చేయడంలో యుఎన్ఓ నిస్సహాయత మరోమారు బట్టబయలవుతుంది. అదే సమయంలో ముంచుకొచ్చే ముప్పు మానవాళికి మరింత చేరువ అవుతుంది.

వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకునే నష్టాలను పూడ్చేందుకు నిధిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన గత సమావేశంలో వచ్చిన సంగతి తెలిసిందే. దీనినే ఒక ముందడుగుగా కార్పొరేట్ మీడియా ఊదరగొట్టింది. అయితే జరిగిందేమిటి? కాలుష్యంలో చారిత్రక బాధ్యతను అనుసరించి దేశాల వాటా ఆ నిధిలో ఉండాలని పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలు కోరగా... దానికి తిరస్కరించిన అమెరికా ఆ చర్చల నుండి వాకౌట్ చేసింది. నష్టపరిహార నిధి 'స్వచ్ఛంద' స్వభావం కలిగి ఉండాలని, ఏ దేశం పైనా వనరుల సమీకరణ కోసం ఒత్తిడి ఉండకూడదని అమెరికా వాదించింది. వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకుంటున్న విపత్తులతో పేద దేశాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. ఈ విపత్తులు సృష్టిస్తున్న నష్టాల నుండి బయట పడటానికి రాయితీలు, ఆర్థిక సాయాలే ఆ దేశాలకు ఆధారమవుతున్నాయి. తగినంత నిధులు అందుబాటులో లేకపోతే ఆ దేశాలు, అక్కడి ప్రజలు బతికి బట్టకట్టేదెట్లా? విపత్తుల నష్టపరిహారంగా వివిధ దేశాలకు ప్రస్తుతం అందిస్తున్న ఆర్థికసాయం ఆ దేశాల రుణభారాన్ని పెంచేవిధంగా ఉంది. ఈ పద్ధతి మారాలని ఆ దేశాలు కోరుకుంటున్నాయి. నష్టపరిహారానికి సైతం సంపన్న దేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి రావడం ఎంత దారుణం! కాలుష్యానికి, భూతాప పెరుగుదలకు కారణమౌతున్న ధనిక దేశాలు తమ విధానాలను మార్చుకోవడానికి ఏ మాత్రం సిద్ధపడకపోగా, అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలపై ఆ నెపాన్ని నెట్టడానికి ప్రతి సమావేశంలోనూ ప్రయత్నించడం ఎంత దుర్మార్గం! ఎన్నికలు సమీపిస్తుండటంతో అమెరికా వైఖరిలో మార్పు ఉండదన్న అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుతుండటం గమనార్హం.

ప్యారిస్ ఒప్పందంలో పేర్కొన్న మేరకు ఉష్ణోగ్రతను పరిమితం చేయడంలో ప్రపంచ దేశాలు విఫలమవుతున్నాయని, త్వరలోనే ఆ పరిమితిని దాటేస్తున్నామన్నది తాజా నిర్ధారణ. దుబాయ్‌లో డిసెంబర్ 12 వరకు జరగనున్న కాప్-28లో దీనితో పాటు 2030వ సంవత్సరాన్ని ప్రామాణికంగా పెట్టుకుని అనేక విషయాలను చర్చించనున్నారు. 200కు పైగా దేశాల ప్రతినిధులు అధికారికంగా ఈ సమావేశాల్లో భాగస్వాములవుతున్నారు. పెద్ద సంఖ్యలో ఎన్‌జిఓలు, మేధావులు, నిపుణులు కూడా పాలుపంచుకుంటున్నారు. మరోవైపు ప్యారిస్ ఒప్పంద పురోగతిలో భాగస్వామ్యంపై (గ్లోబల్ స్టాక్‌టేక్) వివిధ దేశాల మధ్య తీవ్ర స్థాయిలో అభిప్రాయ భేదాలు చోటుచేసుకున్నాయన్నది తాజా సమాచారం. ఇటువంటి అడ్డంకులను దాటుకుని భూగోళం ఎదుర్కొంటున్న వాతావరణ, పర్యావరణ సమస్యలకు కాప్-28 ఒక పరిష్కారం చూపుతుందని ఆశిద్దాం.

మహనీయుని మాట

విప్లవకారులు సాదాసీదాగా, నమ్రతగా, నిగర్వంగా వుంటారు. సానుకూల పరిస్థితులు, విజయాలు పలుకరించినా... అగ్ని పరీక్షలెదురైనా ధైర్యంగా ఎదుర్కొంటారు.

- హోచిమిన్,
వియత్నాం విప్లవ సారథి.

భారతదేశం - విస్తరిస్తున్న పేదరికం

భారతదేశంలో పేదరికం నికరంగా విస్తరించిన వైనాన్ని ఇటీవల జరిపిన బీహార్ కులగణన సర్వే వెల్లడించింది. అధికారం చెలాయించిన ఆ యా పార్టీలు పేదరికం తగ్గిపోయిందని చెప్పినదంతా వాస్తవం కాదని ఈ సర్వే ధృవీకరించింది. ఈ అంశం మీద వామపక్ష పార్టీలు ఎప్పటి నుంచో మొత్తుకుంటూనే వున్నాయి. ఈ సర్వే ప్రకారం బీహార్‌లో 34.1 శాతం ప్రజానీకం కుటుంబ నెలవారీ ఆదాయం రూ.6,000 కన్నా తక్కువగానే ఉంది. ప్రభుత్వం పెట్టుకున్న ప్రమాణం ప్రకారం చూసినా నెలకు రూ.6,000 కన్నా తక్కువ ఆదాయం వస్తుంటే అటువంటి కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు లెక్క. ఐతే ఈ మధ్య కాలంలో ప్రభుత్వం దారిద్ర్య రేఖ ఊసే ఎత్తడం లేదనుకోండి. వేరే ఏదో ఒక అంతర్జాతీయ సంస్థ "బహుళ ప్రమాణ" దారిద్ర్య రేఖ అన్న భావనను ముందుకు తెచ్చింది. దానిని పట్టుకుని మన ప్రభుత్వాలు నాటకం ఆడుతున్నాయి. ఆ ప్రాతిపదిక ప్రకారం మన దేశంలో కేవలం 15 శాతమే దారిద్ర్య రేఖ కన్నా దిగువన ఉన్నారు! దరిద్రం అనేది ఒక్క బీహార్ సర్వే ప్రకారమే నిర్ధారించదగ్గది కాదనుకోండి. కాని ఆ సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం దారిద్ర్యం ఎంత ఎక్కువగా ఉన్నదంటే దానిని బట్టి దేశం మొత్తంగా దారిద్ర్యం విస్తరించిందని నిర్ధారించవచ్చు.

దారిద్ర్య రేఖ నిర్ధారణ కోసం రూ.6,000 కుటుంబ ఆదాయం అనే ప్రమాణాన్ని ఎందుకు ఎంచుకున్నామో ఇప్పుడు చెప్పాలి. 2011-12 సంవత్సరానికి గాను గ్రామీణ భారతంలో రోజుకు తలసరి ఆదాయం రూ.29 కనీసం వచ్చేవారంతా దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నట్టే పరిగణించాలని ప్రభుత్వం నియమించిన టెండూల్కర్ కమిటీ సిఫార్సు చేసింది. 2011-12 నుంచి 2021-22 మధ్య కాలంలో వ్యవసాయ కార్మికులకు సంబంధించిన ధరల సూచీ 77.5 శాతం పెరిగింది. ఆ లెక్కన సవరించితే 2021-22 నాటికి రోజువారీ కనీస తలసరి ఆదాయ ప్రమాణం రూ.51.475 అవుతుంది. నలుగురు కుటుంబ సభ్యులు ఉంటారనుకుంటే అప్పుడు వారి కనీస కుటుంబ ఆదాయ ప్రమాణం రూ.6,177 అవుతుంది. అందుచేత ప్రభుత్వం నిర్ణయించుకున్న కనీస ప్రమాణాల ప్రకారమే చూసినా రూ.6,000 కనీస కుటుంబ ఆదాయం అనేది సమర్ధించుకోవచ్చు.

ప్రభాత్ పట్నాయక్

ఇక పట్టణ ప్రాంతాలవరకు చూస్తే ఈ కనీస ప్రమాణం బాగా ఎక్కువగానే ఉండాలి. ఐనప్పటికీ మొత్తం గ్రామీణ, పట్టణ ప్రాంతాలను రెండింటినీ కలిపి రూ.6,000 కనీస కుటుంబ ఆదాయ ప్రమాణంగా తీసుకుందాం. వాస్తవానికి ఇది దారిద్ర్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి చాలదు. ఉన్న వాస్తవ దారిద్ర్యం కన్నా తక్కువే ఉన్నట్టు చూపుతుంది. ఐనా మనం రూ.6,000 ప్రమాణాన్నే ఎంచుకున్నాం. మనం లేని దరిద్రాన్ని ఉన్నట్టుగా అతిగా చిత్రిస్తున్నామంటూ మన మీద ఎవరూ విమర్శలు గుప్పించడానికి అవకాశం లేకుండా చేయడం కోసమే ఇలా చేస్తున్నాం.

అధికారంలో ఉండే ప్రభుత్వానికి ఉండే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని టెండూల్కర్ కమిటీ ఆ దారిద్ర్య రేఖ ప్రమాణాన్ని ప్రతిపాదించింది. మనం మరో కోణం నుండి ఈ విషయాన్ని పరిశీలిద్దాం. ప్రణాళికా సంఘం మొదట్లో గ్రామీణ భారతంలో పేదరికాన్ని నిర్ధారించడానికి తలసరి ఆహార ధాన్యాల లభ్యతను ప్రాతిపదికగా అంగీకరించింది. గ్రామాల్లో రోజుకు తలసరి 2200 కేలరీల కన్నా తక్కువ శక్తినిచ్చే ఆహారం మాత్రమే పొందగలుగుతున్నవారంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టేనని ఒప్పుకుంది. 2017-18లో జరిగిన జాతీయ శాంపిల్ సర్వే బట్టి చూస్తే ఆ ఏడాదిలో తలసరి రోజువారీ ఆదాయం రూ.70 కన్నా తక్కువ ఉంటే వారు 2200 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని కొనుగోలు చేయలేరు. ఆ లెక్కన కుటుంబంలో సగటున నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఆ కుటుంబ నెలసరి ఆదాయం రూ.8400 కన్నా తక్కువ ఉంటే వారు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు భావించాలి. 2017-18 నుంచి 2021-22 మధ్య కాలంలో వ్యవసాయ కార్మికుల ధరల సూచీ 21 శాతం పెరుగుదల నమోదు చేసింది. ఆ ప్రకారం లెక్కిస్తే కనీస కుటుంబ ఆదాయం నెలకు రూ.10,164 కన్నా తక్కువ ఉంటే అట్టి కుటుంబాలన్నీ దారిద్ర్య రేఖకన్నా దిగువన ఉన్నట్టే. ఇక దానికన్నా పట్టణ ప్రాంతాలలో ప్రమాణం ఇంకా బాగా ఎక్కువగా ఉండాలి. ఐనప్పటికీ మనం ఎవరికీ విమర్శించే అవకాశం లేకుండా చేయడానికి రూ.6,000 ప్రమాణాన్నే పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు కలిపి ఉమ్మడిగా తీసుకుంటున్నాం.

ఈ ప్రమాణం ప్రకారం చూస్తే బీహార్ లో 34 శాతం ప్రజానీకం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు అక్కడ చేపట్టిన కులగణన సర్వే వెల్లడించింది. 2022-23 సంవత్సరానికి ఒక పెద్ద రాష్ట్రం అయిన బీహార్‌లో ఏకంగా 34 శాతం జనాభా దారిద్ర్యంలో మగ్గుతున్నారంటే అది ఎంత తీవ్రమైన విషయం!

ఒకవైపు ప్రభుత్వ అధికార ప్రతినిధులేమో దేశంలో జిడిపి వృద్ధిరేటు పెరుగుతూ వుంటే చాలునని, దానివల్లనే అన్ని ఆర్థిక సమస్యలూ తీరిపోతాయని తెగ చెప్పుకుంటున్నారు. పైగా త్వరలోనే మన దేశ జిడిపి 5 లక్షల కోట్ల డాలర్లకు చేరబోతోందని అదే సర్వరోగ నివారణి ఔతుందని పదే పదే డబ్బా కొట్టుకుంటున్నారు. కాని ఈ ప్రచారం ఎంత పనికిమాలినదో బీహార్ సర్వే వెల్లడించింది. బీహార్ సర్వే ఫలితాలనే దేశం మొత్తానికి గనుక వర్తిస్తే దేశంలో మూడింట రెండొంతుల జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు భావించాలి.

కొన్ని ఇతర సూచికలు సైతం మనదేశంలోని దారిద్ర్య తీవ్రతను నిర్ధారిస్తున్నాయి. ప్రపంచ ఆకలి సూచిక ప్రకారం 125 దేశాలను పరిశీలిస్తే వాటిలో మన దేశం ప్రజల ఆకలి తీర్చే విషయంలో 111వ స్థానంలో ఉంది. అటువంటి సర్వేలన్నీ అర్థం లేనివిగా పరిగణిస్తూ ప్రభుత్వం వాటిని పక్కన పెడుతోంది. బీహార్ కులగణన సర్వే వేరే అవసరం కోసం చేపట్టినా, అది దారిద్ర్య తీవ్రతను ధృవీకరిస్తోంది.

దేశ ఆర్థిక వ్యవస్థ విషయంలో బిజెపి అనుసరిస్తున్న అర్థం లేని వైఖరిని ఈ చేదు వాస్తవాలు బట్టబయలు చేస్తున్నాయి. ఆర్థిక విషయాలలో బిజెపి వాస్తవాలను కప్పిపెట్టేవిధంగా ఎందుకు వ్యవహరిస్తోంది? బిజెపి గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలను, అందునా ముఖ్యంగా ఆశ్రిత గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలను నెరవేర్చే పనిలోనే ఉందన్న వాస్తవాన్ని ఇప్పుడు అందరూ గ్రహిస్తున్నారు. వాస్తవానికి అన్ని తరహాల ఫాసిస్టు రాజకీయ శక్తులూ ఇదే విధంగా ఉంటాయి. ఐతే బిజెపి ప్రభుత్వం ఇక్కడ తన విధానాన్ని సమర్ధించుకోడానికి "జిడిపి వృద్ధి" మంత్రాన్ని జపిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధికి జిడిపి వృద్ధి ఒక్కటే కీలకంఅని, ఆ వృద్ధి సాధించడానికి పెట్టుబడిదారులే కీలకం అని, అందునా గుత్త పెట్టుబడిదారులు మరీ కీలకం అని చెప్తోంది. అందుకోసమే ఆ గుత్త పెట్టుబడిదారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలనూ అందించడం అవసరం అని, అది కేవలం దేశ ప్రయోజనాల కోసమే చేస్తున్నాం అని చెప్పుకుంటోంది. ప్రపంచంలోనే అతివేగంగా జిడిపి వృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ముందుపీఠిన ఉందని గొప్పలు చెప్పుకుంటోంది. అటువంటి దేశంలో మూడింట రెండొంతుల జనాభా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారన్న వాస్తవం బిజెపి వాదనల డొల్లతనాన్ని, మోసకారితనాన్ని బట్టబయలు చేస్తోంది.

మరి ఈ బహుళ ప్రమాణ దారిద్ర్య సూచిక సంగతేమిటి? ఈ సూచిక ఒక మేధోపరమైన గందరగోళం మీద ఆధారపడి రూపొందింది. ప్రతీ ఉత్పత్తి విధానంలోనూ పేదలుంటారు. ప్రతీ ఉత్పత్తి విధానంలోనూ వారు ప్రత్యేక తరహాలో ప్రవర్తిస్తారు. కాబట్టి ప్రతీ ఉత్పత్తి విధానానికీ దానికే ప్రత్యేకమైన ప్రాతిపదికను రూపొందిస్తేనే ఆ విధానంలోని పేదరికాన్ని నిర్ధారించగలుగుతాం. ఉదాహరణకు: భూస్వామ్య సమాజంలో పేద పిల్లలు ఆకలితో మాడతారు. వారికి చదువు దూరం. పైగా చిన్నతనంలోనే శారీరక శ్రమలోకి బలవంతంగా ఈడ్చబడతారు. అదే పెట్టుబడిదారీ విధానంలో, ముఖ్యంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ విధానంలో బాలకార్మికులు ఉండరు. వారికి పేద పిల్లలు చదివే నాసిరకం స్కూళ్ళు అందుబాటులో ఉంటాయి. పేదలకు వైద్యం అందించే నాసిరకం ఆరోగ్య వ్యవస్థ అందుబాటులో ఉంటుంది. వారిదగ్గర నాసిరకం ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంటాయి. వాళ్ళ ఇళ్ళల్లో విరిగిపోయిన ఫర్నిచర్ ఉంటుంది. వారిలో చాలామంది నేరాలు చేయడానికి తయారౌతారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికానికి, నేరాలకు సన్నిహిత సంబంధం ఉంటుంది. అందుచేత జైళ్ళలో మగ్గేవారిని మినహాయిస్తూ చేసే సర్వేలు వాస్తవ పరిస్థితుల్ని సంతృప్తికరంగా వివరించలేవు.

పిల్లలు స్కూళ్ళకి పోతున్నారా లేదా అన్న కొలబద్ధ ప్రకారం ఒక భూస్వామ్య సమాజంలోని పేదరికాన్ని అంచనా వేయవచ్చు. కాని అదే ప్రమాణం అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజానికి వర్తించదు. అక్కడ చాలా నాసిరకంగా నడిచే స్కూళ్ళకు పేదపిల్లలు పోతారు. స్కూళ్ళకు పోతున్నారు గనుక వాళ్ళు పేదరికాన్ని అధిగమించినట్టే అని అనుకోలేం. కాబట్టి పేదరికాన్ని ఆ సమాజపు ఉత్పత్తి విధానం బట్టి నిర్ణయించాలి. ఒక్కో ఉత్పత్తి విధానానికీ ఒక్కోవిధంగా ప్రమాణాలు ఉంటాయి. మన దేశం మాదిరిగా వివిధ ఉత్పత్తి విధానాలన్నీ కలగలిసిపోయి వున్న చోట ఇక కనీస ఆదాయం ఒక్కటే మనకి ఉన్న ప్రమాణం.

ఈ ఆదాయాన్ని లెక్కించడం కూడా అంత సులువేమీ కాదు. అందుచేత ఇతర ప్రమాణాలను తెరమీదకు తెచ్చారు. పోషకాహార లభ్యత అన్న ప్రమాణం అటువంటిదే. పోషకాహార స్థాయి దానంతట అదే ఒక కీలకమైన అంశం అయినా, దారిద్ర్యాన్ని కొలవడానికి అది పరోక్షంగా ఉపయోగపడుతుంది. ఒక భూస్వామ్య వ్యవస్థలో స్కూలుకు పోకుండా బాలకార్మికుడిగా ఉన్న పిల్లవాడైనా, ఒక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థలో నాసిరకం స్కూల్లో చదువుతున్న పిల్లవాడైనా పేదరికంలో ఉంటే తగినంత పోషకాహారం అతడికి లభించదు. ఈ బహుళ ప్రమాణ పేదరిక అంచనాతో వచ్చిన సమస్య ఏమంటే అది పోషకాహార లభ్యత అన్న అంశానికి చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తుంది. అది నాసిరకం స్కూలా లేక ప్రమాణాలు ఉన్న స్కూలా అన్న తేడాను అది చూడదు. ఎలక్ట్రానిక్ వస్తువులు (స్మార్ట్ ఫోన్ లేదా ట్యాబ్ వంటివి) అందుబాటులో ఉన్నాయా లేవా అన్నదానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. ఈ ఎలక్ట్రానిక్ పరికరాలు పేదరికాన్ని తొలగించవు. మహా అయితే భూస్వామ్య విధానం నుంచి పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం వైపు జరుగుతున్న మార్పుకు అవి సంకేతాలుగా ఉంటాయి అంతే.

ఇటువంటి అస్పష్టమైన ప్రమాణాలతో ఉన్న బహుళ ప్రమాణ దారిద్ర్య రేఖనే బిజెపి సాధికారమైనదిగా ఎంచుకుంది. దాని ప్రకారమే దేశంలో జిడిపి పెరుగుతున్నకొద్దీ పేదరికం ఆటోమేటిక్‌గా తగ్గిపోతోందని ప్రచారం చేసుకుంటోంది. ఇటువంటి తప్పుడు ప్రచారం ప్రభావంలో పడి కొట్టుకుపోయేవారి కళ్ళు బీహార్ కులగణన సర్వే వెల్లడించిన వాస్తవాలతో తెరుచుకుంటాయని ఆశిద్దాం.

(స్వేచ్ఛానుసరణ)



ప్రభుత్వం పెట్టుకున్న ప్రమాణం ప్రకారం చూసినా నెలకు రూ.6,000 కన్నా తక్కువ ఆదాయం వస్తుంటే అటువంటి కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు లెక్క. ఐతే ఈ మధ్య కాలంలో ప్రభుత్వం దారిద్ర్య రేఖ ఊసే ఎత్తడం లేదనుకోండి. వేరే ఏదో ఒక అంతర్జాతీయ సంస్థ "బహుళ ప్రమాణ" దారిద్ర్య రేఖ అన్న భావనను ముందుకు తెచ్చింది. దానిని పట్టుకుని మన ప్రభుత్వాలు నాటకం ఆడుతున్నాయి. ఆ ప్రాతిపదిక ప్రకారం మన దేశంలో కేవలం 15 శాతమే దారిద్ర్య రేఖ కన్నా దిగువన ఉన్నారు! దరిద్రం అనేది ఒక్క బీహార్ సర్వే ప్రకారమే నిర్ధారించదగ్గది కాదనుకోండి. కాని ఆ సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం దారిద్ర్యం ఎంత ఎక్కువగా ఉన్నదంటే దానిని బట్టి దేశం మొత్తంగా దారిద్ర్యం విస్తరించిందని నిర్ధారించవచ్చు.

సందర్భం

విద్య తటస్థంగా ఉండాలన్న జ్యోతిబా ఫూలే

ఎస్. వినయ కుమార్

శూద్ర, అతి శూద్ర కులాలకు విద్యనందించడంలో దేశంలో మొదటి అడుగేసిన వారు పూలే దంపతులు. పూనా నగరంలో అనేక స్కూళ్లను నెలకొల్పి నడిపారు. శూద్రులకు, అతిశూద్రులకు చదువు చెప్పి మత సాంప్రదాయాలను మట్టిపాలు చేస్తున్నారంటూ ఛాందసులు చేసిన, చేయించిన దాడులకు వారు గురయ్యారు. అయినప్పటికీ వెరపు లేకుండా వారు తాము ఎంచుకొన్న లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లారు. పాఠశాలలు నెలకొల్పడమే కాదు. ఎలాంటి విద్యనందించాలి అన్న విషయంపై పూలేకు నిశ్చితమైన అభిప్రాయాలున్నాయి. చరిత్ర పాఠ్యాంశాల్లోకి పురాణాలను చేర్చాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం నేపథ్యంలో మహాత్మా జోతిరావు పూలే (సాధారణ జనం జ్యోతి అని పిలవరు కనుక తన పేరును జోతిరావు గానే ఆయన రాసుకొన్నారు) ఏమి చెప్పారో చూద్దాం.

భారత దేశంలో ఎలాంటి విద్యను అందించాలో నిర్ధారించుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం 1881లో సర్ విలియం హంటర్ అధ్యక్షతన ఒక కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్‌కు పూలే వివరమైన నోట్‌ను రాతపూర్వకంగా సమర్పించారు. అందులో అనేక అంశాలతో పాటు విద్యను తటస్థంగా ఉంచాల్సిన ఆవశ్యకతను కూడా ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం వివిధ జాతులు, వివిధ మతాలు ఉన్న దేశం కనుక విద్యారంగంలో మతపరమైన తటస్థత ఎంతో అవసరం అన్నారు.

దానికి ముందు ఆయన తన ప్రఖ్యాత పుస్తకంలో ఏ ప్రమాదం గురించి హెచ్చరించారో ఆ ప్రమాదం ఈ రోజు దేశ ప్రజల తలలపై కత్తిలా వేలాడుతోంది. దశావతారాలు, పురాణాలు కట్టుకథలని పూలే తేల్చి చెప్పారు. ఆ కట్టుకథలే ఇప్పుడు చరిత్ర పాఠాల్లోకి ఎక్కి, రాబోయే తరానికి చారిత్రక వాస్తవాలుగా పరిచయం కానున్నాయి. దశావతారాల్లో భాగంగానే రామాయణ, భారతాలను చూపెడ్తారు. ఆ దశావతారాలు అర్థం పర్థం లేనివని పూలే చీల్చి చెండాడారు. కాగా ఆ పురాణాలను పాఠశాలల పిల్లలకు, అది కూడా చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని జాతీయ విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎన్‌సిఈఆర్‌టి), సిఫారసు చేసింది. ప్రభుత్వ సూచనపైనే ఆ సిఫారసు చేసి ఉంటుంది. కనుక అది తప్పక అమల్లోకి వస్తుంది.

నేడు జ్యోతిబా పూలే 133వ వర్ధంతి

"అనేక జాతులు, మతాలు కలిగిన ఈ దేశంలో విద్య తటస్థంగా ఉండడమే కాదు, విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాల"ని సూచించారు. "ప్రభుత్వం విద్యారంగం నుండి ఉపసంహరించుకుంటే విద్యను తటస్థంగా ఉంచాలన్న ప్రభుత్వ (బ్రిటిష్) లక్ష్యం దెబ్బ తింటుంది" అని చెప్పారు. ఇప్పుడు దేశంలో ప్రైవేట్ స్కూళ్లదే రాజ్యమైనా పాఠశాల విద్యా బోర్డులు, ఎన్‌సిఈఆర్‌టి లాంటివి తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఆ తటస్థ విధానం స్థానంలో మత ఛాందసాలను ప్రవేశపెడితే గంగోత్రి దగ్గరే గంగను కలుషితం చేసినట్లు అవుతుంది. భారతదేశాన్ని మళ్లీ మధ్య యుగాల్లోకి తీసుకెళ్లడానికే మోడీ కృతనిశ్చయంతో ఉన్నట్లు విస్పష్టంగానే కన్పిస్తుంది.

రామాయణ, మహాభారతాలను కావ్యాలుగా చదువుకోవడం, వాటిలోని పనికొచ్చే నీతిని అనుసరించడం పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండనవసరంలేదు. కాని వాటిని చరిత్రలో భాగాలని చెప్పడమంటే శాపాలు, మాయలు మంత్రాలు, అస్త్రాలు, రాక్షసులు, కామరూపాలు, పది తలలు, స్వర్గానికి నిచ్చెన వేయడం, చెవుల ద్వారా పిల్లలు కనడం, ఒకేసారి నూటొక్క సంతానానికి జన్మనివ్వడం వగైరా వగైరాలన్నీ చరిత్రలో ఏదో ఒక దశలో జరిగినట్లు అనుకోవాల్సి వస్తుంది. అందుకు అనుగుణంగా యుగవిభజనను మార్చాలని కూడా చెప్పడం మరో దారుణం. రామాయణ, మహాభారత కాలాలను క్లాసికల్ యుగాలుగా పేర్కొనాలని ఎన్‌సిఈఆర్‌టి చెప్పింది. ముున్ముందు యుగ విభజనను కూడా మార్చేసి ప్రపంచానికి నాలుగు యుగాలున్నాయని...అవే కృత యుగం, త్రేతా యుగం, ద్వాపర యుగం, కలి యుగమంటూ చరిత్ర క్లాసులు చెప్పాలంటూ శాసించవచ్చు.

మొఘల్ పాలనను చరిత్ర నుండి తొలగించినట్లుగానే హరప్పా, మొహంజొదారో తవ్వకాలు, సింధూ నాగరికత, వివిధ చారిత్రక పరిశోధనలు చరిత్ర పాఠాల్లో ఇక కన్పించకపోవచ్చు. వేల ఏళ్ల క్రితమే మనకు విమానాలున్నాయని, ప్లాస్టిక్ సర్జన్లు ఉన్నారని, మాట్లాడే పక్షులు, సముద్రాన్ని ఒక్క ఉదుటున లంఘించే బలశాలులు ఉన్నారని చెప్పే విశ్వగురువుల కాలంలో ఏదైనా జరగొచ్చు. గుర్రం ఎగరనూ వచ్చన్నమాట. అవతారాల కల్పనను పూలేకు ముందు కూడా తప్పుబట్టిన వారున్నారు. పూలే దాన్ని తప్పుబట్టడానికి ప్రధాన కారణం సింపుల్. దేవుడి చేత మనుషులు అసమానులుగానే సృష్టించబడ్డారన్న మనువాద సిద్ధాంతాన్ని ధ్వంసం చేసి మానవులందరూ సమానులేనని చెప్పడమే పూలే లక్ష్యం. పురాణాలన్నీ చాతుర్వర్ణ వ్యవస్థను సమర్థిస్తాయి. రామాయణంలోని శంబూక వధ చెప్పే నీతి ఏమిటి? ఒక వర్ణానికి దేవుడు నిర్దేశించిన పనిని మరొక వర్ణం వాడు చేయదల్చితే వారిని శిక్షించడం రాజధర్మం. అది ధర్మమే అనుకొంటే మన చట్టాలను, రాజ్యాంగాన్ని మార్చుకోవలసి వస్తుంది. కర్మ ఫలాన్ని బట్టి పేద, ధనిక తారతమ్యం ఉంటుందని పురాణాలు చెప్తాయి. ఆ కర్మఫలాన్ని మార్చే అధికారం మనిషికి లేదు కనుక అన్ని సంక్షేమ పథకాలకు మోడీ తరహా ప్రభుత్వాలు సెలవు చీటీ కూడా ఇవ్వొచ్చు. ఫ్రెంచి విప్లవానికి ముందు రాజ వంశీకులు ఫ్రాన్స్‌లో పన్నులు చెల్లించేవారు కాదు. రైతులు, వ్యాపారులు మాత్రమే పన్నులు కట్టేవారు. మన దేశంలో కూడా మనుషుల సత్కర్మల వల్ల ధనికులుగా పుడతారని పురాణాలు చెప్తున్నాయి గనుక ధనికులను పన్నుల నుండి ప్రభుత్వాలు మినహాయించవచ్చు. మోతుబరి కంపెనీలకు అప్పుల రద్దుతో ఇప్పుడు జరుగుతోంది. పూర్వజన్మలో సత్కర్మలు చేయనందు వల్ల శూద్రులుగా పుట్టిన వారు మాత్రమే ప్రభుత్వ నిర్వహణకు, పెద్దల భోగవిలాసాలకు పన్నులు చెల్లించాలని పన్ను చట్టాల్లో మార్పులు చేయవచ్చు. శూద్రులకు, అతిశూద్రులకు ఇస్తున్న రిజర్వేషన్లకు ఎప్పుడోప్పుడు మంగళం పాడవచ్చు.

దశరథునికి ఒక కూతురు ఉన్నా పుత్రకామేష్టి యాగం చేసి పుత్రసంతానం పొందాడు. స్త్రీలు రెండవ తరగతి పౌరులట. కనుక వారు తమ తండ్రులకు సద్గతిని కల్పించలేరట. రామాయణం ఎలాంటి దాపరికం లేకుండా ఈ విషయం చెప్తుంది. పూలే రాసిన చివరి పుస్తకం 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తక్'ను తన జీవితపు చివరి దశలో పక్షవాతంతో కుడి కాలు, కుడి చెయ్యి పడిపోగా ఎడమ చేతితో రాసి పూర్తి చేశారు. పుస్తకం ముద్రణకు వెళ్లక ముందే ఆయన మరణించారు. 1890 నవంబర్ 28న చనిపోయారు. పురాణాలు పురుషాధిక్యతకు పెద్ద పీట వేస్తాయి. దానికి పూర్తి విరుద్ధం పూలే. సృష్టిలో ఆడ, మగల్లో ఏది ఉన్నతం అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ స్త్రీయే ఉన్నతమని 'సత్య ధర్మ'లో సమాధానమిచ్చారు.

దేవుడి ఉనికిపై ఆయనకు సమాధానం లభించని ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి. వాటిని 'సత్య ధర్మ'లో కూడా ప్రస్తావించారు. 'గులాంగిరి' ముగింపులోని ప్రధాన ప్రశ్నను కూడా లేవనెత్తారు. సమస్త విశ్వాన్ని సృష్టించిన దేవుడే మనిషినీ సృష్టించాడు. దేవుడు దయామయుడు కనుక ఆయన సృష్టిలోని అన్ని హక్కులనూ, సంతోషాలనూ మనుషులందరూ అనుభవించాలి. కాని ప్రపంచం అలా లేదు ఎందుచేత? అని పూలే తనను తాను ప్రశ్నించుకొన్నారు. ఏ మతగ్రంథమూ సార్వజనీన సత్యాన్ని చెప్పలేదని ఆయన 'సత్య ధర్మ' పుస్తకం ఆరంభంలోనే చెప్పారు.

వివిధ దేశాల్లో ప్రజలు ఒకరినొకరు ద్వేషించుకొంటూ ఎందుకు బతుకుతున్నారు? మతిమాలిన మత విద్వేషాలు ఎందుకు? భూమి మీద ఉన్న నదులన్నీ సముద్రంలోనే కలుస్తాయి. అలాంటప్పుడు ఒక్క నదినే పవిత్ర నదిగా ఎలా భావిస్తారు? ఆ పవిత్ర నది తన వెంట కుక్క మలాన్ని తీసుకువెళ్లడానికి నిరాకరిస్తుందా? అంటూ హేతుబద్ధ ప్రశ్నలను పూలే లేవనెత్తారు. అలాగే ఈ భూమి మీద పుట్టిన మనుషులందరికీ ఒకే రకమైన భౌతిక, మేధోపరమైన లక్షణాలుంటాయి. అలాంటప్పుడు కొందరు మాత్రమే తరతరాలుగా పవిత్రులు ఎలా అవుతారు. వారూ ఇతరుల్లాగే మరణించడం లేదా? వారిలోనూ మంచీ చెడు లక్షణాలు లేవా? అని ప్రశ్నించారు.

స్వర్గం అన్న భావనను కూడా పూలే వదలిపెట్టలేదు. పురాతన సమాజంలో కొందరు తెలివిమంతులు స్వర్గాన్ని సృష్టించుకొన్నారు. పొలంలో దిష్టిబొమ్మను పెట్టి కాకులను పారదోలినట్లు స్వర్గాన్ని సృష్టించారు. తదనంతర కాలంలో చాలా మార్పులు జరిగాయి. అయినా స్వర్గం ఏమిటో ఎవరికీ తెలియదు. ఎందుకంటే స్వర్గం, నరకం నిస్సందేహంగా లేవు. అని పూలే దృఢంగా చెప్పారు. మరి మన పురాణాల నిండా ఉన్నవి స్వర్గనరకాలే కాదా? అలాంటి పురాణాలకు మోడీ ప్రభుత్వం చరిత్ర పేరుతో శాస్త్రీయతను అద్ది మత ఛాందసాన్ని తన రాజకీయ లాభం కోసం మార్కెట్ చేయాలని అనుకొంటోంది. పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న వేళ పనిగట్టుకొనే ఎన్‌సిఈఆర్‌టి చేత ఆ సిఫారసు చేయించింది.

వర్ణాశ్రమ ధర్మంపై పూలే దాడి సునిశితంగా ఉంటుంది. దేవుడు-మనుషుల్ని నాలుగు వర్ణాలుగా సృష్టించి ఉంటే ఆ పని మిగతా జీవజాలంలో ఎందుకు చేయలేదు? గాడిదలు, కాకులు వంటి జీవరాసుల్లో ఫలానావి బ్రాహ్మణ గాడిదలని, ఫలానావి బ్రాహ్మణ కాకులని ఎవరైనా చెప్పగలరా? అని 'సత్యధర్మ'లో ప్రశ్నించారు. అపరిశుభ్ర పని చేసేవాడు తక్కువ కులం వాడన్న వాదనను కూడా ఆయన కొట్టేశారు. అలా అయితే చిన్నతనంలో తన పిల్లల మల, మూత్రాలను శుభ్రం చేసే తల్లి కూడా తక్కువ కులం కావాలి గదా? అని అడిగారు. బాలబాలికలందరికీ పన్నెండేళ్ల వయసు వరకు నిర్బంధ ఉచిత విద్యనందించాలని కోరారు.

"అనేక జాతులు, మతాలు కలిగిన ఈ దేశంలో విద్య తటస్థంగా ఉండడమే కాదు, విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాల"ని సూచించారు. "ప్రభుత్వం విద్యారంగం నుండి ఉపసంహరించుకుంటే విద్యను తటస్థంగా ఉంచాలన్న ప్రభుత్వ (బ్రిటిష్) లక్ష్యం దెబ్బ తింటుంది" అని చెప్పారు. ఇప్పుడు దేశంలో ప్రైవేట్ స్కూళ్లదే రాజ్యమైనా పాఠశాల విద్యా బోర్డులు, ఎన్‌సిఈఆర్‌టి లాంటివి తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఆ తటస్థ విధానం స్థానంలో మత ఛాందసాలను ప్రవేశపెడితే గంగోత్రి దగ్గరే గంగను కలుషితం చేసినట్లు అవుతుంది. భారతదేశాన్ని మళ్లీ మధ్య యుగాల్లోకి తీసుకెళ్లడానికే మోడీ కృతనిశ్చయంతో ఉన్నట్లు విస్పష్టంగానే కన్పిస్తుంది.

/ వ్యాసకర్త 'ప్రజాశక్తి' పూర్వ సంపాదకులు /

బీహార్‌లో మహాధర్నాకు హాజరైన కార్మికులు, కర్షకులు

ఢిల్లీలో...

ఒడిశాలో...

రెండో రోజూ అదే హోరు

- కార్మికులు, రైతు ఐక్యతే కార్పొరేట్, మతపరమైన బంధానికి సవాల్
- అదే దేశానికి రక్ష : నేతల ఉద్ఘాటన
- నేడు రాజ్‌భవన్‌లకు రైతులు, కార్మికుల మార్చ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని దేశవ్యాపితంగా మహా పఢావ్ (మహాధర్నా)లో కార్మికులు, కర్షకులు నినదించారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక, కర్షక, ప్రజా, దేశ వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల సంయుక్త వేదిక ఆధ్వర్యాన దేశంలోని అన్ని రాష్ట్ర రాజధానుల్లో రాజ్ భవన్ (గవర్నర్ కార్యాలయాల)ల ఎదుట రెండోరోజు సోమవారం మహాపఢావ్ కొనసాగింది. ఇందులో లక్షల మంది కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాలు సంఘీభావంగా నిలిచాయి. కార్మికులు, రైతు ఐక్యత మోడీ సర్కార్ కార్పొరేట్, మతపరమైన బంధాన్ని సవాలు చేసింది. డిమాండ్ల చార్టర్‌ను గవర్నర్‌కు సమర్పించేందుకు మంగళవారం రైతులు, కార్మికులు రాజ్‌భవన్‌లకు మార్చ్ చేయనున్నారు.

దేశ చరిత్రలో మొదటిసారి

వేలాది మంది రైతులు, కార్మికులు ఆందోళన చేసే దగ్గరే వంటావార్పు చేశారు. మహాధర్నా నిర్వహించిన ప్రాంతంలో ట్రాక్టర్ ట్రాలీలు, తాత్కాలిక టెంట్‌లలో రాత్రి బస చేశారు. సోమవారం అధిక సంఖ్యలో రైతులు, కార్మికులు ఆందోళనల్లో భాగస్వాములయ్యారు. మోడీ ప్రభుత్వ హయాంలో కార్మికులు, రైతుల ఐక్యతకు రాజకీయ ప్రాధాన్యతనిస్తూ ఎన్నికలకు వెళ్లే రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్ర రాజధానుల్లో మహాధర్నాలు కొనసాగుతున్నాయి. నిర్దిష్ట డిమాండ్ చార్టర్, కార్యాచరణ ప్రణాళికతో కార్మికులు, రైతుల వేదికల కలయిక స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా జరుగుతోంది.

శ్రీనగర్‌లో...

వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించాలి

జాతీయ స్థాయిలో ప్రధాన రాజకీయ సమస్యగా మారిన వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. మహాధర్నాల వద్ద పలువురు అఖిల భారత నాయకులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నయా ఉదారవాద విధానాలు వ్యవసాయ సంక్షోభానికి మూలమని విమర్శించారు. దీని వినాశకరమైన ప్రభావాలు రైతుల జీవితాలను మాత్రమే కాకుండా కార్మికులు, యువకుల జీవితాన్ని కూడా నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ సంక్షోభాన్ని తొలగించడం రైతులతో పాటు కార్మికుల ఉమ్మడి బాధ్యతగా మారిందన్నారు. వ్యవసాయ సంక్షోభం, సంబంధిత వ్యవసాయ కార్పొరేటీకరణ విధానం అఖిల భారత స్థాయిలో ప్రధాన రాజకీయ సమస్యగా మారాయన్నారు. ప్రతి కార్మికుడు, రైతు అన్ని గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ ప్రచారం చేయాలని, పోరాటాలు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

కార్మికులు, రైతుల జీవనోపాధిపై క్రూరమైన దాడి

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడీని సులభతరం చేయడానికి కార్మికులు, రైతుల జీవితాలు, జీవనోపాధిపై క్రూరమైన దాడికి పాల్పడుతోందని విమర్శించారు. కార్మికులు, రైతుల ఐక్యతను అణిచివేసేందుకు బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ మత రాజకీయాలు చేస్తూ, విద్వేష ప్రచారం చేస్తోందని అన్నారు. రైతులు, కార్మికుల ఐక్యత మాత్రమే కార్పొరేట్, మతపరమైన బంధం ప్రమాదాన్ని సవాలు చేయగలదని, దేశాన్ని రక్షించగలదని నొక్కి చెప్పారు. కార్మిక, కర్షక మహాధర్నా శ్రమజీవుల్లో విశ్వాసం నింపుతుందని చెప్పారు. కార్మికులు, రైతులు మంగళవారం రాజ్ భవన్‌ల వైపు కవాతు చేయడంతో మహాపఢావ్ ముగియనుంది. 21 ఉమ్మడి డిమాండ్ల చార్టర్‌ను సంబంధిత గవర్నర్‌లకు సమర్పించనున్నట్లు నేతలు తెలిపారు.

ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

మోడీని దించితేనే భవిష్యత్తు

- ఇందుకు అందరూ కంకణబద్ధులు కావాలి
- చట్టసభల్లో ఎర్రజెండా అవసరం : సీతారాం ఏచూరి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి దేశాన్ని సర్వనాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. మోడీని గద్దె దించితేనే దేశానికి భవిష్యత్తని తెలిపారు. ఇందుకోసం అందరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఎం ఆధ్వర్యాన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో వేములపల్లి నుంచి వాడపల్లి వరకు వేలాది వాహనాలతో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్ వరకు రోడ్ షో సాగింది. రెడ్ షర్టులు ధరించి అన్ని వర్గాల ప్రజలూ పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. మిర్యాలగూడ ఎరువుమయమైంది. ఓపెన్ టాప్ జీపులో ఏచూరి, జూలకంటి రంగారెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం రాజీవ్ చౌక్‌లో జరిగిన సభలో ఏచూరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పు తూ ప్రజాసంక్షేమాన్ని మరిచిందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని, పౌర హక్కులను రద్దు చేసి తమ సొంత అజెండాను ప్రజలపై రుద్దేందుకు చూస్తోందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ఎర్రజెండాతోనే సాధ్యమవు తుందని తెలిపారు. నేడు పాలకులు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చారని, డబ్బు ఉన్న వారే పోటీ చేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పదవుల కోసం పార్టీల ఫిరాయింపులు చేస్తున్నారని, అలాంటి వారిని ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. బిజెపికి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో తమ పార్టీ ఉందని, తెలంగాణలో కాంగ్రెస్‌తో సర్దుబాటు కుదరకపోవడానికి ఆ పార్టీయే కారణమని తెలిపారు. అనివార్య పరిస్థితిల్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 చోట్ల పోటీ చేస్తున్న సిపిఎం నాయకులను గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. మీ కోసం మీ రంగన్నను గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్, శ్రీరామ్ నాయక్, రమ, ఎంవి.రమణ, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, ఐలూ రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరకాశీ టన్నెల్‌లో మాన్యువల్ డ్రిల్లింగ్ ప్రారంభం

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ టన్నెల్‌లో కార్మికుల వెలికితీత నేటికీ ఒక కొలిక్కి రాలేదు. వరసగా 16వ రోజూ 41 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుని ఉన్నారు. కార్మికులను రక్షించడం కోసం ప్రారంభించిన వెర్టికల్ డ్రిల్లింగ్‌లో భాగంగా సోమవారం సాయంత్రం 7 గంటల సమయానికి 36 మీటర్లు దూరం డ్రిల్లింగ్ పూర్తి చేశారు. ఈ వెర్టికల్ డ్రిల్లింగ్‌ను ఆదివారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. మొత్తం 86 మీటర్ల డ్రిల్లింగ్‌ను ఈ నెల 30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. వెర్టికల్ డ్రిల్లింగ్ పనులు సాగుతున్నా.. వచ్చే రెండో రోజులు వర్షాలు, హిమపాతం కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేయడం ఆందోళన కలిగిస్తుంది. వర్షాలు, హిమపాతం కార్మికుల వెలికితీతకు అంతరాయం కలిగిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. మాన్యువల్ డ్రిల్లింగ్‌ను కూడా సోమవారం సాయంత్రం నుంచి ప్రారంభించారు. ఇందుకోసం ర్యాట్-హోల్ మైనర్లు కూడా తీసుకునివచ్చారు. వీరు సాయంత్రం సమయానికి 1 మీటరు దూరం డ్రిల్లింగ్ పూర్తి చేశారు. ఒక మీటరు పైపుని లోనికి నెట్టారు. ఈ మాన్యువల్ డ్రిల్లింగ్‌కు సమయం ఎక్కువ పట్టినా ఇదే కార్మికులను బయటకు తీసుకుని రావడానికి సహాయం పడుతుందని కొంత మంది నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తరకాశీలోని నిర్మాణంలో ఉన్న సిల్క్యారా టన్నెల్ ఈ నెల 12న కూలిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి 41 మంది కార్మికులు అందులో చిక్కుకుని ఉండిపోయారు. వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

అవినీతి కేసులో ఇమ్రాన్‌కు 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్

ఇస్లామాబాద్ : అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతూ జాతీయ అకౌంటబిలిటీ కోర్టు (ఎన్‌ఎబి) ఉత్తర్వులు జారీ చేసింది. ఇమ్రాన్‌ఖాన్ ఫిజికల్ రిమాండ్‌ను పొడిగించాల్సిందిగా అవినీతి నిరోధక సంస్థ చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. రావల్పిండిలోని అడియాలా జైల్లో అల్-ఖదిర్ ట్రస్టు అవినీతి కేసు విచారణను నిర్వహించిన అకౌంటబిలిటీ కోర్టు న్యాయమూర్తి మహ్మద్ బషీర్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ కేసులకు సంబంధించి ఇమ్రాన్ సెప్టెంబరు 26 నుంచి జైల్లోనే వున్నారు.

మార్చి 30కి సిఎఎ తుది ముసాయిదా : కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో మతరాజకీయాలు చేయటానికి మళ్లీ తెరపైకి సిఎఎ అంశాన్ని మోడీ ప్రభుత్వం తెరపైకి తేనున్నది. వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) తుది ముసాయిదా వచ్చే ఏడాది మార్చి 30 నాటికి సిద్ధమవుతుందని భావిస్తున్నట్టు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని నార్త్ 24 పరగణాస్ జిల్లాలో మతువా కమ్యూనిటీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "సిఎఎను అమలు చేసే ప్రక్రియ గత రెండేళ్లలో ఊపందుకుంది. కొన్ని సమస్యలు పరిష్కారమవుతున్నాయి. మతువాల నుంచి పౌర సత్వ హక్కులను ఎవరూ లాక్కోలేరు. వచ్చే ఏడాది మార్చి నాటికి సిఎఎ తుది ముసాయిదా అమల్లోకి రావడానికి సిద్ధంగా ఉంటుందని భావిస్తున్నాం" అని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

నం.76-77/డిబి/ఎటిఓ/2023-24, తేది : 27.11.2023

ఎన్‌టిఆర్ జిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద రూ.50.00 లక్షల అంచనా విలువతో 2 భవనముల పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. బిడ్ డౌన్లోడ్ కొరకు ప్రారంభ తేది: 01.12.2023 నుండి. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా.. లో చూడగలరు.
ఫోన్: 9346424446.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పిఆర్ఐ డివిజన్, విజయవాడ.
DIPRNo.11787/CL/ADVT/1/1/2021-22

పబ్లిక్ నోటీసు

ICICI Home Finance

రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

కింది రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి) నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం	రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు యొక్క పేర్లు మరియు (లోన్ ఎకౌంట్ నం.) మరియు చిరునామా	అమలు చేయబడిన అసెట్/సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	మామిడిపాక వెంకటరావు (రుణగ్రహీత), అనసూయ మామిడిపాక (సహ రుణగ్రహీత), 21 11 5 6 ఫ్లాట్ నం.302 శ్రీ కృష్ణ హోమ్స్ సాయి బాబా కాలనీ మధురానగర్ 5వ లైన్ విజయవాడ (అర్బన్) సత్యనారాయణపురం విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. **LHVJW00001499296**	21 11 7 4డి మధురానగర్, డో.నం.21 11/7-4డి ఎన్‌టిఎస్ నం.23/2 కొత్త మూల్యాంకనం నం.172639, ఫ్లాట్ నం.23, సాయిబాబా కాలనీ, 7వ లైన్ సంగశెట్టి వార్, మధురానగర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎపి మధురానగర్ 23 2 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520015. హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.22 ఎమ్ ఆస్తి, దక్షిణం: పి.వెంకట ఆస్తి, తూర్పు : ప్లాట్ నం.24 ఎల్ అనురాధ 150, పడమర : బి.దుర్గా ఆస్తి	17-11-2023 Rs. 26,73,960/-	08/11/ 2023
2.	మామిడిపాక వెంకటరావు (రుణగ్రహీత), అనసూయ మామిడిపాక (సహ రుణగ్రహీత), 21 11 5 6 ఫ్లాట్ నం.302 శ్రీ కృష్ణ హోమ్స్ సాయి బాబా కాలనీ మధురానగర్ 5వ లైన్ విజయవాడ (అర్బన్) సత్యనారాయణపురం విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. **LHVJW00001503160**	21 11 7 4డి మధురానగర్, డో.నం.21 11/7-4డి ఎన్‌టిఎస్ నం.23/2 కొత్త మూల్యాంకనం నం.172639, ఫ్లాట్ నం.23, సాయిబాబా కాలనీ, 7వ లైన్ సంగశెట్టి వార్, మధురానగర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎపి మధురానగర్ 23 2 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520015. హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.22 ఎమ్ ఆస్తి, దక్షిణం: పి.వెంకట ఆస్తి, తూర్పు : ప్లాట్ నం.24 ఎల్ అనురాధ 150, పడమర : బి.దుర్గా ఆస్తి	17-11-2023 Rs. 1,15,411.62/-	08/11/ 2023

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 28 నవంబర్, 2023
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సిపిఎంను ఆదరించాలి

ఎర్ర జెండాతోనే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి : బృందాకరత్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రజా పోరాటాలు చేస్తూ పేద ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న సిపిఎంని ఆదరించాలని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంపి బృందా కరత్ కోరారు. సిపిఎం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం చర్ల మండల కేంద్రంలో మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎర్రజెండాను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన గళం వినిపించడానికి అసెంబ్లీలో సిపిఎం ప్రాతినిధ్యం ఉండాలన్నారు. తెలంగాణ లో జనాభా లెక్కల ప్రకారం 119 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నందున అసెంబ్లీలో కనీసం 17 మంది గిరిజన ఎమ్మెల్యేలు ఉండాలని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసి, పోరాటాలు చేసింది ఎర్రజెండానేనని గుర్తు చేశారు. మాజీ ఎంపి డాక్టర్ మిడియం బాబురావు, తాను కలిసి

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న బృందా కరత్

ఉపాధి చట్టం తెచ్చిన కమ్యూనిస్టులకు

అటవీ హక్కుల చట్టాన్ని 2006లో తీసుకొచ్చేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. అటవీ ప్రాంతంలో ఆదివాసీల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చి దశాబ్దాలుగా జీవనం గడుపుతున్న వారికి కుల ధ్రువీకరణ పత్రాలు నిలిపివేయడాన్ని తప్పు పట్టారు. వలసవాదుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకానికి చరమ గీతం పాడాలన్నారు. పేదల పక్షాన నిలబడి వారి కోసం పోరాటం చేస్తోన్న కారం పుల్లయ్యను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.

పట్టం కట్టండి : బి.వెంకట్

సబ్బండ వర్గాలకు ఎంతో జీవనోపాధి అందిస్తోన్న ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిన సిపిఎంకు పట్టం కట్టాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ విజ్ఞప్తి చేశారు.

పోడు భూముల చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయడానికి కారం పుల్లయ్య నిర్విరామంగా కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి మిడియం బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, బండారు రవికుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ

అంతర్జాతీయ సమాజం నుంచి పెరుగుతున్న ఒత్తిడి

గాజా, జెరూసలెం : గాజాలో కాల్పుల విరమణకు చివరి రోజైన సోమవారం శాశ్వత కాల్పుల విరమణ కోసం అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి పెరిగింది. ప్రస్తుత ఒప్పందానికి మధ్యవర్తిగా వ్యవహరించిన ఈజిప్ట్, ఖతార్, అమెరికా శాశ్వత కాల్పుల విరమణకు అంగీకరించాలని ఇజ్రాయిల్‌ను కోరుతున్నాయి. గాజాలోని ఇజ్రాయిల్ బలగాలనుద్దేశించి ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, "ఏదీ మనల్ని అడ్డుకోలేదు" అని వ్యాఖ్యానించారు. ప్రతి పదిమంది బందీల విడుదలకు ఒక్కో రోజును పొడిగిస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు నెతన్యాహు తెలిపారు. ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో 14,854మంది పాలస్తీనియన్లు మరణించారు. 37వేల మంది దాకా గాయపడ్డారు. మరో 6,800 మంది చనిపోవడమో, కూలిపోయిన భవన శిథిలాల కింద సమాధి కావడమో జరిగి ఉంటుందని భావిస్తున్నారు. కాల్పుల విరమణ సుదీర్ఘకాలం అమల్లో వుంటే తప్ప గాజాలో పరిస్థితులు అదుపులోకి రావని పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐక్యరాజ్య సమితి సంస్థ వ్యాఖ్యానించింది. శాశ్వత కాల్పుల విరమణ జరగాలని, పాలస్తీనియన్లపై యూదుల నేరాలు పూర్తిగా ఆగిపోవాలని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నాజర్ కానాని పేర్కొన్నారు. ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంపై చర్చించేందుకు యురోపియన్, అరబ్ దేశాల ప్రతినిధులు బార్సిలోనాలో సమావేశమయ్యారు. 42 ప్రతినిధి బృందాలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి.

మరో 60మంది అదుపులోకి

కాల్పుల విరమణ నాల్గవ రోజైన సోమవారం విడుదలవ్వాల్సిన బందీలు, ఖైదీల జాబితాను ఇరు పక్షాలు మార్పిడి చేసుకున్నాయి. వెస్ట్ బ్యాంక్‌లో గత రాత్రి మరో 60మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు అరెస్టు చేశాయని పాలస్తీనియన్ ప్రిజనర్స్ క్లబ్ వెల్లడించింది. అక్టోబరు 7 నుండి ఇప్పటివరకు ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో మూడు వేల మందికి పైగా పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు నిర్బంధించాయి. ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ ఇజ్రాయిల్‌లోని హమాస్ దాడి చేసిన ప్రాంతాల్లో ప్రధాని నెతన్యాహుతో కలిసి పర్యటించారు.

జర్నలిస్టులపై ఊచకోతను ఆపండి

పాలస్తీనా జర్నలిస్టులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను వెంటనే ఆపాలని అంతర్జాతీయ జర్నలిస్టుల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. అక్టోబరు 7 నుంచి అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో 63 మంది పాలస్తీనా జర్నలిస్టులు గాజా, వెస్ట్‌బ్యాంక్‌ల్లో చనిపోయారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ రహస్య ఒప్పందం

- మద్యం కుంభకోణం కేసు విచారణలో ఉంది
- ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోడీ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

'తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందంతో ఉన్నాయి. అందులో ఏ పార్టీకి ఓటు వేసినా ఒకే గూటికి వేసినట్టు అవుతుంది. ఒక రోగాన్ని వదిలించుకునేందుకు మరో రోగాన్ని తెచ్చుకోవద్దు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే. కెసిఆర్ మూఢనమ్మకాలతో సచివాల యాన్ని కూల్చారు' అని ప్రధాని మోడీ అన్నారు. కరీంనగర్, మహబూబాబాద్ జిల్లా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభల్లో ఆయన ప్రసంగించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఫాంహౌస్ సిఎం కెసిఆర్‌కు ట్రైలర్ చూపించామన్నారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్ ఖేల్ ఖతమవుతుందని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదాలతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ పాలనలో కన్నీళ్లు, మోసాలు, నిరుద్యోగులు పెరిగారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వంలో తొలి సిఎం బిసి సామాజిక తరగతి నుంచే ఉంటారన్నారు. ఇక్కడి ప్రజల్లో పరివర్తన కనిపిస్తోందని, మార్పునూ నిశ్చయించుకున్నారని పేర్కొన్నారు. పలుమార్లు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నించిన ప్రధాని మధ్యలో కరీంనగర్ ఫిలిగ్రీ కళను ప్రస్తావించారు. మన్‌కీ బాత్‌లోనూ తాను దీని గురించి మాట్లాడానని, కళాకారుల కోసం పిఎం విశ్వకర్మ యోజనను ప్రవేశపెట్టానని అన్నారు. దీనిద్వారా ఇక్కడి ఫిలిగ్రీ కళాకారులకు ఆధునిక శిక్షణ, రూ.లక్షల్లో రుణం లభిస్తుందని తెలిపారు.

తెలంగాణలోని అన్ని స్కాములపై విచారణ

తెలంగాణలో జరిగిన అన్ని స్కాములపై విచారణ చేపట్టే సత్తా బిజెపికే ఉందని మహబూబాబాద్ సభలో నరేంద్ర మోడీ అన్నారు. బిఆర్ఎస్ అవినీతిపరులందరినీ జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. తెలంగాణను బిఆర్ఎస్, కాంగ్రెస్ భ్రష్టుపట్టించాయని విమర్శించారు. ఓడిపోతానని తెలుసుకున్న కెసిఆర్ ఢిల్లీకి వచ్చి తనతో దోస్తీకి ప్రాధేయపడ్డారన్నారు. తాను తిరస్కరించడం వల్లే విమర్శలు చేస్తున్నారని వివరించారు. ప్రజల డబ్బుతో కట్టిన సచివాలయాన్ని మూఢనమ్మకాల కోసం కెసిఆర్ కూల్చివేశారని విమర్శించారు.

HDFC BANK
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరీ టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130. రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013. CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటిసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

ఏదైతే దిగువ సంతకందారుడు (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది) అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క **రూల్ 3తో చదువు**తూ సెక్షన్ 13(12) క్రింద, డిమాండ్ నోటీసు జారీచేస్తు సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తు, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటిసు /ల తేది నుండి 60 రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటిసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగినది. దిగువ సంతకందారుడు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటిసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలలో కాపీలను పొందవచ్చు. పైదానిని అనుసరించి ఇందుమూలముగా ఇవ్వబడిన నోటిసు ప్రకారం, మరొకసారి, ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటిసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది. సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు / లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్(సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటిసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంలను మరియు ఇతర డాక్యుమెంట్‌లు / రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైనా సంబంధిత ఋణగ్రహీత(ల) చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత ఋణగ్రహీత(లు) హెచ్.డి.ఎఫ్.సి కు తాకట్టు పెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు)ను గమనించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

సం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటిసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	శ్రీ గొర్ల రమేష్ బాబు (రుణగ్రహీత), శ్రీమతి గొర్ల రమా దేవి (సహ రుణగ్రహీత) మెస్సర్స్ సాయి మేఘన కమ్యూనికేషన్స్ (సహ రుణగ్రహీత)	ది. 31-ఆగష్టు-23* నాటికి రూ.58,72,297/-	ది. 13-నవంబర్-2023	కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ప్రాంతం, గొల్లపూడి గ్రామం, పంచాయతి ఏరియా, రీ సర్వే.నెం.182/2, ప్లాట్ నెం.232లో 200.22 చ.గ.లు లేదా 167.40 చ.మీ.ల భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 33.0 అడుగుల వెడల్పు రోడ్డు - 26.5 అడుగులు, **దక్షిణం:** కూచిపూడి సుజాత గారి ఆస్తి - 68.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం.231కు చెందిన ఆస్తి - 26.5 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.233కు చెందిన ఆస్తి - 68.0 అడుగులు.
2	శ్రీ కోనేటి రాంబాబు (రుణగ్రహీత) శ్రీమతి కోనేటి రమ (సహ రుణగ్రహీత)	ది. 31-ఆగష్టు-23* నాటికి రూ.24,80,410/-	ది. 13-నవంబర్-2023	షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో, గుణదల రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం, సర్వే.నెం. 83/1, లేఅవుట్ ప్లాట్ నెం.03/1996/విజయవాడ, ప్లాట్ నెం.8 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు - 43 అడుగులు, **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు రోడ్డు - 76.0 అడుగులు, **పడమర:** అయోధ్య సూర్యనారాయణ గారి ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్తి - 43.6 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.9 కు చెందిన ఆస్తి - 76.3 అడుగులు. పై నాలుగు సరిహద్దులలో మొత్తం 368.8 చ.గ.లు లేదా 308.36 చ.మీ.లలో 26.25 చ.గ.లు లేదా 21.94 చ.మీ.ల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా గల భూమి. షెడ్యూల్-బి: పై షెడ్యూల్-ఏ లో గల స్థలంలో వెంకటేశ్వర నిలయం పేరుతో నిర్మించిన నివాస భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-1 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** పార్కింగ్ & కారిడార్, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.జి2 కు చెందిన ఆస్తి. పై నాలుగు సరిహద్దులలో గల ఫ్లాట్ కి 710 చ.అ.ల ప్లింత్ ఏరియా, 50 అడుగుల కామన్ ఏరియా మరియు 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా, అన్ని సౌకర్యాలు, లిఫ్ట్, మెట్లు మొదలగునవి.
3	శ్రీ. యోగి వరప్రసాద్ పడమట (రుణగ్రహీత) & శ్రీమతి శ్రావణి సంధ్య రాణి పడమట (సహ రుణగ్రహీత)	ది. 31-ఆగష్టు-23* నాటికి రూ.13,53,549/-	ది. 13-నవంబర్-2023	కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్, గుడివాడ మున్సిపాలిటీ పరిధి, బేతవోలు గ్రామం, సర్వే.నెం.118/1, అసెస్మెంట్ నెం.1068015386, వార్డు నెం.20, డోర్.నెం.20/386-1లో 125 చ.గ.లలో గల ఆర్.సి.సి రూఫ్‌డ్ భవనం మరియు అనుబంధ భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మాదక లక్ష్మమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ బజారు, **పడమర:** మున్సిపల్ బజారు, **ఉత్తరం:** పోతిరెడ్డి వెంకటాద్రి గారి ఆస్తి.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, ఛార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్.డి.ఎఫ్.సి కు ఋణగ్రహీతలు తిరిగి చెల్లించలేక విఫలం చెందినట్టయితే, హెచ్.డి.ఎఫ్.సి వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు) / స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) ఖర్చులు మరియు పర్యవసానాలకు మొత్తం బాధ్యత వహించగలరు.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) హెచ్.డి.ఎఫ్.సి వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల) / స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేధించమైనది. ఎవరైనా వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించినట్లుయితే అదే అలాచేయుటకు ప్రేరేపించన్లయితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

ప్రదేశము : విజయవాడ
తేది : 28-11-2023
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్

మీ కోసం

అల్లంతో చేసిన టీని వేడిగా తాగడం వల్ల దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

విద్య, వివేకం, పరిజ్ఞానం ఉపయోగించిన కొద్దీ వృద్ధిచెందుతూనే ఉంటాయి.

గుండెలే పులకించు ఆ ధ్వనులు సోకి ...

గోదారి చూద్దాము ఎక్కండి నావ
బలము పెరుగేనులే తాగండి జావ
మొదలు ముదిరిన చెట్టుకుంటుంది చేవ
పదిమంది నడిచేది అసలైన త్రోవ

గోడ బీటలు బారు, మొలిస్తే రావి
మల్లెపూలకు ఉండులే మంచి తావి
నీరు చుట్టిన ఎత్తు దిబ్బయే, దీవి
ఊరికుపకారమోయ్ తవ్వండి, బావి

కాకి చెబుతుందంట చుట్టాల రాక
బంధాలు పెరుగనా, మనమింక పోక
గొర్రెకుంటుందంట బెత్తెడే తోక
పొద్దుపు చేయాలండి, రోజుకో రూక

కావుకావంటుంది చూడండి కాకి
అడవి మార్మోగగా అరచేను కేకి
ఆనందమౌతుంది మన చెవిని తాకి
గుండెలే పులకించు ఆ ధ్వనులు సోకి ..!

- కిలపర్తి దాలినాయుడు,
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రామభద్రపురం.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని పదాలు ఇచ్చాం. వాటిలో కొన్ని అక్షరాలు తప్పిపోయాయి. క్లూ ఆధారంగా అవేంటో మీరు రాయండి.

అ, బ, శ, ఫ, ఠ, భ, ధ, ఖ, థ, ఢ

.....లపం	ఇం.....నం
కం.....ం	.....తకం
.....రక	స.....లం
ఆ.....రణం	శం.....ం
ప.....కం	.....మరుకం

నేను గీసిన బొమ్మ

వై.కృతిక్
2వ తరగతి,
సెయింట్‌జోసెఫ్ హైస్కూల్.
శ్రీకాకుళం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నడక మాత్రమే కోల్పోయాను.. ఆత్మస్థైర్యాన్ని కాదు!

ఆత్మస్థైర్యం ముందు ఎన్ని అవరోధాలు వచ్చినా నిలబడవు. వైకల్యం కూడా తలవొంచుతుంది. అలా 'నడకను కోల్పోయినా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు' అంటున్న జమ్ము-కాశ్మీర్‌కి చెందిన సదాఫ్, చక్రాల కుర్చీకి పరిమితమైనా ఎన్నో సవాళ్లను అధిగమించారు. బొటిక్ నిర్వహణలో, బాస్కెట్‌బాల్ ఆటలో రాణించిన ఆమె ఇప్పుడు వ్యాపారమార్గంలో అడుగుపెట్టారు.

సదాఫ్‌కి పదేళ్ల వయసువరకు అందరిలా ఆడుతూ పాడుతూ తిరిగింది. ఒకరోజు తీవ్ర జ్వరంతో స్కూలు నుండి ఇంటికి వచ్చేసింది. అదే ఆమె చివరిసారి నడవడం. జ్వరంలో ఆమె రెండు కాళ్లు చచ్చుపడిపోయాయి. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా ఫలితం లేకపోయింది.

'కాశ్మీర్‌లోని ఆస్పత్రులన్నీ తిప్పారు. అయినా నడక రాలేదు. ముంబయి తీసుకెళ్లారు. అక్కడి డాక్టరు సలహా మేరకు కృత్రిమ షూ అమర్చుకున్నాను. అవి విపరీతమైన బరువు ఉండేవి. కాళ్లు నొప్పి పుట్టేవి. ఇక భరించలేక వాటిని వాడడం మానేశాను. అప్పటినుండి చక్రాల కుర్చీకే పరిమితమయ్యాను. నా ఫ్రెండ్స్ అందరూ స్కూలుకు వెళుతుంటే నేను మాత్రం ఇంట్లోనే ఉండిపోయాను. నాన్న నాకు అండగా నిలబడ్డారు. వైకల్య బాధను నా దరిచేరకుండా చూసుకునేవారు. కుటుంబం, బంధువులు అందరూ నా బలహీనతను చూసి బాధపడితే, నాన్న మాత్రం అందుకు భిన్నంగా ఆలోచించేవారు. నా శక్తియుక్తులపై నమ్మకం పెట్టేవారు. అలాంటి నాన్న మరణం నాకు కోలుకోలేని దెబ్బ. రోజంతా ఏడుస్తూ కూర్చొండేదాన్ని. తీవ్ర మానసిక వేదనతో కుంగిపోయాను. ఆ పరిస్థితుల్లో నా జీవితం ముగించుకోవాలా? ధైర్యంగా నిలబడాలా అన్న ప్రశ్న వేసుకున్నాను. రెండోదాన్ని ఎంచుకుని ముందుకు సాగుతున్నాను' అని సదాఫ్ తన ప్రయాణం గురించి పంచుకున్నారు.

'వైకల్యంతో ఉన్న వారు కూడా ఏదైనా సాధించగలరని ఈ ప్రపంచానికి నిరూపించాలనుకున్నాను. నేను నడకను మాత్రమే కోల్పోయాను. నా ఆత్మస్థైర్యాన్ని కాద'ని చూపాలనుకున్నాను. 2015లో బొటిక్‌ను ప్రారంభించాను. కొన్నేళ్ల తరువాత నా చూపు మందగించడం మొదలైంది. దీంతో ఆ షాపును మూసేయాల్సివచ్చింది. అప్పుడు.. 'ఇప్పటివరకు నేను నడవలేను, ఇప్పుడు చూపూ పోయింది. అయితే ఇంకా నా చేతులు బాగానే ఉన్నాయి కదా! వీటితో ఏదైనా సాధించాల'ని లక్ష్యం పెట్టుకున్నాను. ఎంతో సాధన చేసి, బాస్కెట్‌బాల్ నేర్చుకున్నాను. జమ్మూ-కాశ్మీర్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ తరపున పలు పోటీల్లో పాల్గొని విజేతగా కూడా నిలిచాను. నేనేంటో నిరూపించుకున్న తరువాత ఇక కుటుంబానికి సాయంగా ఒకసారి విఫలమైనా, మరోసారి ప్రయత్నించాలనుకున్నాను. కాశ్మీరీ కారానికి దేశవిదేశాల్లో మంచి గిరాకీ ఉంది. ఈసారి దాన్నే నా వ్యాపారమార్గంగా ఎంచుకున్నాను. 'చక్రాల కుర్చీలో కూర్చొని వ్యాపారం ఎలా చేస్తావ'ని ప్రశ్నించిన వారే ఇప్పుడు వారి పిల్లలకి నన్ను ఉదాహరణగా చూపిస్తున్నారు' అంటున్న సదాఫ్,

'వైకల్యంతో బాధపడేవారు ఎప్పుడూ తమ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదు. 'బాధకరమైన అవమానాల నుండే మిమ్మల్ని మీరు నిరూపించుకునేలా ఎదగాలి. నిరాశలో జీవించకుండా మీ శక్తిసామర్థ్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. వైకల్యంతో మిమ్మల్ని ఎంత వెనక్కి లాగినా ఎంచుకున్న లక్ష్యంలో ముందుకే అడుగులు వేయాలి' అంటూ దిశానిర్దేశం చేస్తున్నారు.

పిల్లలు జలుబుతో ఇబ్బంది పడుతున్నారా!

చలికాలంలో పిల్లలకు జలుబు చేసిందంటే ఒకపట్టాన వదలదు. పైగా ముక్కు రంధ్రాలు మూసుకుపోయి శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. కొన్ని ఇంటి చిట్కాలను వాడటం వల్ల జలుబు త్వరగా తగ్గుతుంది. అవేంటో చూద్దాం.



- గిన్నెలో కొద్దిగా వేడినీరు తీసుకోండి. అందులో చిటికెడు పసుపు, నీలగిరి తైలం వేసి ఆవిరి పట్టించాలి. అయితే నీరు మరీ వేడిగా ఉండకూడదు.
- దగ్గు, జలుబులతో పిల్లలు ఇబ్బంది పడుతూ ఉంటే వారికి విశ్రాంతి కావాలి. ఎక్కువసేపు నిద్ర పోనీయాలి. ఇలా చేయడం వల్ల అన్ని రకాల ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. రోజు కంటే ఎక్కువ సమయం నిద్రపోయేలా చూసుకోవాలి.
- అలాగే చలికి చాలామంది వేడినీళ్ల స్నానానికి మొగ్గు చూపుతారు. అయితే వేడినీటి స్నానం జలుబు ఎక్కువ అయ్యేలా చేస్తుంది. కాబట్టి పిల్లలు ఉండే ప్రాంతం తేమగా కాకుండా వెచ్చదనం ఉండేలా చూసుకుంటే సరిపోతుంది.
- రోజూ రాత్రి పడుకునే ముందు పిల్లలకు పాలల్లో పసుపు వేసి తాగించాలి. దీనివల్ల మంచి ఉపశమనం ఉంటుంది.
- మిరియాల పాలు కూడా పిల్లలకి ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే కొంతమంది పిల్లలు ఘాటుని తట్టుకోలేరు కాబట్టి ఈ విషయాన్ని గమనించి తాగించాలి.
- రెండు కప్పుల నీటిలో చిన్న అల్లం ముక్క, దాల్చిన చెక్క వేసి బాగా మరిగించాలి. ఇలా మరిగిన నీటిలో తేనె కలిపి తాగించాలి.
- కొంచెం వాముని తీసుకుని, మెత్తగా దంచి చిటికెడు పరిమాణంలో రోజూ తీసుకుంటే పిల్లలకు జలుబు త్వరగా తగ్గుతుంది.
- నీళ్లల్లో తులసి ఆకులు వేసి బాగా మరిగించాలి. నీళ్లు చల్లారక, గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగించాలి.
- గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, కొద్దిగా దాల్చిన చెక్క పొడి, తేనెలను వేసి బాగా కలిపి తాగించాలి.
- యూకలిప్టస్ నూనెతో పిల్లల తల, ముక్కు, ఛాతీ భాగంలో బాగా మర్దన చేయడం వల్ల కూడా జలుబు త్వరగా తగ్గుతుంది. ఈ నూనెను అప్పుడప్పుడు వాసన చూపించడం వల్ల కూడా మంచి ఉపశమనం ఉంటుంది.
- కొంచెం పెద్ద వయస్సు పిల్లలు, జలుబుతో బాధపడుతున్నప్పుడు సెలైన్ డ్రాప్స్ ద్వారా ముక్కుని క్లీన్ చేయొచ్చు.

కళారూపాలను ప్రదర్శిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు

ఆకట్టుకున్న కళారూపాలు

- మహాధర్నా వద్ద ఆట-పాట

ప్రజాశక్తి - విజయవాడ

ఎపి కార్మిక సంఘాల ఐక్యవేదిక, ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి సంయుక్త ఆధ్వర్యాన నగరంలోని జింఖానా మైదానంలో చేపట్టిన 48 గంటల మహాధర్నాలో కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బిజెపి ప్రభుత్వ విధానాలతో వివిధ రంగాలపై పడిన ప్రభావాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. మతోన్మాదం, కార్పొరేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల విక్రయం, ధరలు, కార్మికులు, రైతులు పడుతున్న ఇబ్బందులు, రైతుల ఆత్మహత్యలు తదితర అంశాలపై కళారూపాలు ఆకట్టుకున్నాయి. మైదానం ప్రాంగణంలో మోడీ విధానాలపై వినూత్న రీతిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కళాకారులు వేదికపై గజ్జకట్టి, డప్పుకొట్టి, చిందులేశారు. ఆయా సంఘాలకు చెందిన సుమారు 200 మంది కళాకారులు ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కళారూపాలను ప్రదర్శించి 'ధూమ్-ధామ్' నిర్వహించారు. ప్రజానాట్యమండలి (పిఎన్ఎం), ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి (ఎపిఎన్ఎం), అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రజాకళాకారుల సమాఖ్య, విజయవాడకు చెందిన అంగన్‌వాడీలు, ఐద్వా తదితర సంఘాల కళాకారుల ఆట-పాటలు, నృత్యాలు, వివిధ కళారూపాలను ప్రదర్శించారు. రైతుల సమస్యలు, ధరల పెరుగుదల తదితర అంశాలపై నృత్యాలు, కళారూపాలు ఆకట్టుకున్నాయి. "ఎక్కడమ్మ నువ్వు లేనిదీ...ఏమిటీ నువ్వు చేయలేనిదీ" అనే పాటకు చేసిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. గుంటూరు జిల్లా కాజ గ్రామానికి చెందిన పిఎన్ఎం చిన్నారులు... రైతుల సమస్యలపై నృత్యం చేశారు. 'పెరిగిన విద్యుత్ బిల్లులు-ప్రజలు పడుతున్న ఇబ్బందుల'పై ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు చేసిన ప్రదర్శన ఆలోచింపచేసింది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఒంగోలు, అనంతపురానికి చెందిన కళాకారుల ఆట-పాట ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రజాకళాకారుల సమాఖ్య గిరిజన నృత్యాలను ప్రదర్శించారు. విజయవాడకు చెందిన అంగన్వాడీ, ఐద్వా దళాలు కోలాటం ప్రదర్శించాయి. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, గాయకులు ఎ.జగన్, పెద్దిరాజు, అప్పన్న, ఖాసిం, లూథర్‌పాల్, ఎపిఎన్ఎం నాయకులు పి.చంద్రనాయక్, టి.పెంచిలయ్య, పిచ్చయ్య, నజీర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.జాలయ్య బృందం, ప్రజాకాళాకారుల సమాఖ్య నాయకులు వర్మ తదితరుల నేతృత్వంలో కళారూపాల ప్రదర్శనలు సాగాయి.

కెప్టెన్ హార్దిక్ పాండ్య!

- త్వరలోనే ముంబయి ఇండియన్స్ పగ్గాలు
- అందుకే మళ్లీ పాత ఫ్రాంఛైజీ గూటికి
- ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బదిలీ

న్యూ ఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఐదుసార్లు చాంపియన్. లీగ్‌లో అత్యంత విజయవంతమైన సారథి రోహిత్ శర్మ ఆ జట్టు సొంతం. అత్యుత్తమ టీ20 బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్, అత్యుత్తమ టీ20 బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా సహా ప్రపంచ శ్రేణి బ్యాటింగ్ లైనప్, ఆల్‌రౌండర్లు, బౌలింగ్ బృందం ముంబయి ఇండియన్స్ శిబిరంలో ఉన్నారు. బ్యాట్‌తో, బంతితో పాటు నాయకత్వం అంశంలోనూ ముంబయి ఇండియన్స్‌కు ఎటువంటి సమస్య లేదు. అయినా, రూ. 15 కోట్లు వార్షిక వేతనంతో పాటు రూ.15-20 కోట్ల వరకు బదిలీ ఫీజు చెల్లించి మరీ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను ముంబయి ఇండియన్స్ తిరిగి తెచ్చుకుంది. అందుకు కనిపిస్తున్న ఏకైక కారణం, రోహిత్ శర్మ నాయకత్వ వారసుడి అన్వేషణ. ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీ సన్నిహిత వర్గాలు సైతం ఇదే విషయాన్ని బలపరుస్తున్నాయి. హార్దిక్ పాండ్యను ఆహ్వానిస్తూ ముంబయి ఇండియన్స్ యాజమానులు నీతా అంబాని, ఆకాశ్ అంబాని సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టారు.

రోహిత్ వారసుడిగా : భారత క్రికెట్ జట్టు పగ్గాలను విరాట్ కోహ్లి త్యజించిన తర్వాత.. వైట్ బాల్ ఫార్మాట్‌లో ఇద్దరు కెప్టెన్లు వచ్చారు. వన్డేలకు రోహిత్ శర్మ, టీ20లకు హార్దిక్ పాండ్య రెగ్యులర్‌గా నాయకత్వం వహిస్తున్నారు. ఐపిఎల్ 2022, 2023 సీజన్లలో గుజరాత్ టైటాన్స్ నాయకుడిగా అద్భుత ఫలితాలు సాధించిన హార్దిక్ పాండ్య.. జాతీయ జట్టు నాయకుడిగా ప్రమోషన్ దక్కించుకున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ నాయకుడిగా ఎం.ఎస్ ధోని నుంచి పగ్గాలు అందుకున్న రవీంద్ర జడేజా సైతం జాతీయ జట్టు నాయకత్వ రేసులో నిలిచాడు. కానీ సూపర్‌కింగ్స్‌ను నడిపించటంలో వైఫల్యం అతడిని నాయకత్వ గ్రూప్‌కు దూరం చేసింది. ఓవరాల్ కెరీర్‌లో ఏ స్థాయి క్రికెట్‌లోనూ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టని హార్దిక్ పాండ్య ఏకంగా ఐపీఎల్‌లో అరంగేట్ర ఫ్రాంఛైజీకి సారథ్యం వహించాడు. తొలి సీజన్‌లోనే టైటిల్ అందించాడు. రెండో సీజన్‌లో రన్నరప్‌గా నిలబెట్టాడు. టైటాన్స్ ఆడిన రెండు సీజన్లలో గ్రూప్ దశలో అగ్రస్థానంలోనే నిలిచింది. టైటాన్స్ సారథిగా ట్రాక్ రికార్డు హార్దిక్ పాండ్యకు భారత జట్టు కెప్టెన్సీ తెచ్చిపెట్టింది. ఇక ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే సీజన్ నాటికి 37 వసంతాలు పూర్తి కానున్నాయి. అతి త్వరలోనే ముంబయి ఇండియన్స్ నాయకుడి అన్వేషణ మొదలుపెట్టాలి. ఐపీఎల్ ఆరంభంలో ఎంతో మంది కెప్టెన్లను ప్రయోగించిన ముంబయి ఇండియన్స్ విజయవంతం కాలేదు. రోహిత్ శర్మ తర్వాత అదే పరిస్థితి తలెత్తితే ముంబయి ఇండియన్స్ మళ్లీ సమస్యల్లో చిక్కుకునే ప్రమాదం ఉంది. దీంతో ఫ్రాంఛైజీ యాజమాన్యం హార్దిక్ పాండ్యపై కన్నేసింది. 2015 నుంచి ముంబయి ఇండియన్స్ డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉన్న హార్దిక్ పాండ్య.. రోహిత్ శర్మ తర్వాత జట్టును నడిపేందుకు సమర్థ నాయకుడని విశ్వసించింది. ఈ సీజన్లో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగినా.. 2025 నుంచైనా పాండ్యకు పగ్గాలు అప్పగించనున్నారు. లేదంటే, రోహిత్ ఉండగానే హార్దిక్ పాండ్యకు నేరుగా పగ్గాలు అప్పగించినా అందులో ఎటువంటి ఆశ్చర్యం లేదు. 30 ఏండ్ల హార్దిక్ పాండ్య దీర్ఘకాలం ముంబయి ఇండియన్స్‌ను ముందుండి నడిపిస్తాడని ముంబయి ఇండియన్స్ గట్టిగా నమ్ముతోంది.

ఇక, గుజరాత్ టైటాన్స్ తరఫున హార్దిక్ పాండ్య ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. రెండు సీజన్లలో కలిపి 30 ఇన్నింగ్స్‌ల్లో 833 పరుగులు చేశాడు. సగటు 41.65 కాగా, స్ట్రయిక్‌రేట్ 13.49. బంతితోనూ 8.1 ఎకానమీతో 11 వికెట్లు పడగొట్టాడు. 2015లో ముంబయి ఇండియన్స్ రూ.10 లక్షల కనీస ధరకు హార్దిక్ పాండ్యను తొలిసారి ఎంచుకుంది. 2015, 2017, 2019, 2020 సీజన్లలో ఐపీఎల్ విజేతగా నిలిచిన ముంబయి ఇండియన్స్‌లో హార్దిక్ పాండ్య కీలక సభ్యుడు.

డీప్ ఫేక్ బారిన అలియా భట్

న్యూఢిల్లీ : నటీమణులు రష్మిక మందాన, కత్రినా కైఫ్‌లతో పాటు అలియా భట్ కూడా డీప్ ఫేక్‌లో చిక్కుకున్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ వీడియోను ఎడిట్ చేసి అలియాదిగా ప్రచారం చేశారు. నటీమణులకు సంబంధించిన డీప్ ఫేక్ వీడియోలు నిత్యం ప్రచారంలోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. కొద్ది రోజుల క్రితం బాలీవుడ్ స్టార్ కాజోల్ డీప్ ఫేక్ వీడియో కూడా విడుదలైంది. కాజోల్ బట్టలు మార్చుకుంటున్నట్టు చూపే ఫేక్ వీడియో సోషల్ మీడియాలో విస్తతంగా ప్రచారంలోకి వచ్చింది. నటి రష్మిక మందాన డీప్ ఫేక్ వీడియో విడుదలైన తర్వాత ఈ విషయం చాలా మంది దష్టిని ఆకర్షించింది. మోడల్ మహిళ వీడియోను రష్మిక ముఖంతో ఎడిట్ చేసి ప్రచారం చేశారు. ఈ అంశంపై స్పందించిన అమితాబ్ బచ్చన్, కేంద్ర మంత్రులు సహా నటులు రంగంలోకి దిగారు. కత్రినా కైఫ్ నటించిన టైగర్ 3లో ఫైట్ సీన్ కూడా డీప్ ఫేక్. క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా చిత్రాన్ని కూడా ఈ విధంగానే విడుదల చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో డీప్ ఫేక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం ప్రకటించింది. లక్ష వరకు జరిమానా, 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తామని కేంద్రం తెలియజేసింది. డీప్‌ఫేక్ కంటెంట్‌పై చర్య తీసుకోవడానికి సోషల్ మీడియాకు 7 రోజుల సమయం కూడా ఇచ్చింది. ఇంతలో, అలియా భట్ డీప్ ఫేక్ విడుదల కావడం ఆందోళన రేకెత్తిస్తోంది.

తెలంగాణలో 'రైతుబంధు'కు బ్రేక్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ శాసనసభ ఎన్నికలకు మూడు రోజుల ముందు కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) కీలక నిర్ణయం తీసుకుంది. 'రైతు బంధు' సాయం పంపిణీకి రెండు రోజుల క్రితం ఇచ్చిన అనుమతిని సోమవారం ఉపసంహరించుకుంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసేవరకు నిధులు విడుదల చేయవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు సిఇసి ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 28లోపు రైతుబంధు పంపిణీ చేసేందుకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి ఇసి అనుమతి ఇచ్చింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంత్రి హరీశ్ రావు నియమాలను ఉల్లంఘించినందున ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఎన్నికల ప్రచార సభల్లో రైతుబంధు గురించి ప్రస్తావించరాదని, లబ్ధి పొందేలా వ్యాఖ్యలు చేయొద్దని ముందే ఇసి షరతు విధించింది. అయితే, రైతుబంధుపై మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల నియమావళికి విరుద్ధమని పేర్కొంటూ తాజాగా ఇసి అనుమతి రద్దు చేసింది. దీంతో, రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు 'రైతుబంధు' సాయం నిలిచిపోయింది

ఇక్కడే ముగిస్తారా?

- సిరీస్ విజయంపై సూర్యసేన గురి
- భారత్, ఆసీస్ మూడో టీ20 నేడు

గుహవటి : టీ20 సిరీస్‌లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన టీమ్ ఇండియా.. గువహటిలోనే సిరీస్ సొంతం చేసుకోవాలని భావిస్తోంది. తొలి రెండు మ్యాచుల్లో ఆసీస్‌ను చిత్తు చేసిన భారత్ అన్ని రంగాల్లోనూ జోరు మీదుంది. మరోవైపు వరల్డ్‌కప్ హీరోలు వచ్చినా.. కంగారూల ప్రదర్శనలో పెద్ద మార్పు లేదు. ఈ మ్యాచ్‌లో ఓడితే.. సిరీస్ ఆశలు ఆవిరి కానుండగా ఆసీస్ చావోరేవో తేల్చుకునేందుకు తయారవుతోంది. భారత్, ఆసీస్ మూడో టీ20 నేడు రాత్రి 7 గంటలకు ఆరంభం కానుంది.

సిరీస్ పట్టేస్తారా? : యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, సూర్య కుమార్, రింకూ సింగ్ అందరూ భీకర ఫామ్‌లో ఉన్నారు. వికెట్లకు ప్రాధాన్యత ఇవ్వని నయా ప్రణాళిక బాగా పని చేస్తోంది. భారత బ్యాటర్లకు కళ్లెం వేసేందుకు ఆసీస్ బౌలర్ల దగ్గర ప్రణాళికలు లేకుండా పోతున్నాయి. బంతితోనూ రెండో మ్యాచ్‌లో మనోళ్లు మెరిశారు. అక్షర్ పటేల్, ముకేశ్ కుమార్‌లు గొప్పగా రాణిస్తున్నారు. అర్షదీప్ సింగ్ సైతం మెరిస్తే పవర్‌ప్లేలో మరింత దూకుడు చూపించవచ్చు. తెలుగు తేజం తిలక్ వర్మ తనదైన ఇన్నింగ్స్ బాదేందుకు ఎదురు చూస్తున్నాడు. మరోసారి భారత్‌కు ఆరంభంలో యశస్వి జైస్వాల్, చివర్లో రింకూ సింగ్ కీలకం కానున్నారు.

మార్చి 2 నుంచి ఐఎస్‌పీఎల్

ముంబయి : గల్లీ క్రికెట్ మజాను ఫ్లడ్‌లైట్ల వెలుతురులో స్టేడియంలోకి తీసుకొచ్చేందుకు ఐఎస్‌పీఎల్ ముందుకొచ్చింది. మార్చి 2 నుంచి ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ ముంబయిలో జరుగనుంది. టీ10 ఫార్మాట్‌లో టెన్నిస్ బాల్‌తో ఆడనున్న ఈ లీగ్‌లో హైదరాబాద్, ముంబయి, బెంగళూర్, చెన్నై, కోల్‌కత, శ్రీనగర్ ఫ్రాంఛైజీలు పోటీపడనున్నాయి. లీగ్‌లో పోటీపడాలనుకునే ఔత్సాహిక క్రికెటర్లు డిసెంబర్ 20 నుంచి ఐఎస్‌పీఎల్ టీ10 వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు నిర్వాహకులతో కలిసి భారత మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఐఎస్‌పీఎల్ లోగో, ట్రోఫీని ఆవిష్కరించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68